Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 110 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం26-4-2025 పేజీలు :12 వెల : 2/-

## అవహేళన తప్ప కిషన్‌రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదు..


- రాష్ట్ర ప్రయోజనాల కోసమే.. నా హస్తిన ప్రయాణం
- గాంధీభవన్ మీడియా సమావేశంలో సీఎం రేవంత్



**హైదరాబాద్:** ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలకు చిన్నచూపు చూస్తున్నారని సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటు న్నారని, రాజకీయ కోణంలో ప్రజా ప్రయోజనాలను

మిగతా 2లో

## గడువు తరువాత ఏ పాకిస్తానీని దేశంలో ఉండనివ్వకండి



- సిఎంలు అందరికీ ఫోన్‌లో అమిత్ షా పిలుపు

**న్యూఢిల్లీ :** కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, దేశం వీడేందుకు నిర్దేశించిన గడువు తరువాత ఏ పాకిస్తానీనీ భారత్‌లో ఉండనివ్వరాదని ఆదేశించినట్లు అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తానీలకు జారీ చేసిన అన్ని వీసాలను ఈ నెల 27 నుంచి రద్దు చేస్తున్నట్లు భారత్

మిగతా 2లో

## ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి



- శ్రీనగర్‌లో రాహుల్ గాంధీ

**శ్రీనగర్:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి

మిగతా 2లో

# మరణమా.. శరణమా..!





### రగులుతోంది సరిహద్దు.. కమ్ముకున్న యుద్ధ మేఘాలు..

- ఇండో-పాక్ ఉద్రిక్తతల నడుమ త్రివిధ దళాల ఉమ్మడి వ్యూహం.. భారత సైన్యం అప్రమత్తం!
- భారత సైన్యం: ఎల్‌ఓసీ వెంట అపూర్వ సన్నాహం
- వైమానిక దళం: ఆకాశంలో అప్రమత్తత
- ఉమ్మడి వ్యూహం: సమగ్ర సన్నద్ధత
- నావికాదళం: సముద్ర సరిహద్దులో బలోపేతం

**పహల్గామ్‌లో జరిగింది ముమ్మాటికీ నరమేధమే. కానీ.. పాకిస్తాన్ దుస్సాహసాల జాబితాలో ఇదే చివరిది కావాలి. సీమాంతర తీవ్రవాదానికి దీంతోనే ఫుల్‌స్టాప్ పడాలి. మరోసారి పాకిస్తాన్ భారత్ వైపు కన్నెత్తి చూడకూడదు. కశ్మీర్ గురించి మాట్లాడనే కూడదు. ఒకవేళ సైనికచర్యతోనే పాకిస్తాన్ దారికొస్తుందని భావిస్తే.. ప్రస్తుతానికి భారత్ ముందుండే మల్టిపుల్ ఆప్షన్లు ఏంటి..? దొంగదెబ్బ తీసింది వాడు. దగాపడ్డది, తీవ్రంగా గాయపడ్డది మనం. అమాయకుల ప్రాణాలు తోడుకెళ్లింది వాడు. కడుపు మండాల్సింది మనకు. నెత్తుటి రుచి మరిగి.. కన్నుమిన్నూ గానక మళ్లీమళ్లీ దుస్సాహసానికి తెగించింది వాడు. పోనీలే పక్కింటోడు కదా అని మానవతను చాటుకుంటూ వస్తున్నది మనం. అయినా సరే.. కావరం కరగలేదు వాడికి. మాటలు తూలుతూనే ఉన్నాడు. మరి.. యుద్ధంతోనే బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చేసిందా..?**

మనం సింధు జలాల ఒప్పందం అమలును నిలిపేస్తే.. వాడు సిమ్లా డీల్‌ను సస్పెన్షన్‌లో పెట్టాడు. మనం అటారీ చెక్‌పోస్టును మూసేస్తే.. పాకిస్తానోడు వాఘా సరిహద్దుల్లో గేట్లు తెరవబోనన్నాడు. మనం పాక్ జాతీయుల వీసాలను రద్దు చేస్తే.. వాళ్లు సార్క్ స్కీమ్ కింద మనకి న్యాయబద్ధంగా వచ్చిన వీసాలను కోసిపారేశారు. భారత్‌లో పాక్ ఎంబసీలను మనం ఖాళీ చేయిస్తే.. వాళ్లు మన డిఫెన్స్ అడ్వయిజర్స్‌ని వెనక్కి పంపేశారు. అరేబియా సముద్రంలో మనోళ్లు ఐఎన్ఎస్ సూరత్‌ని దించి సీస్కిమ్మింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహిస్తే.. పాకిస్తాన్ నేవీ కూడా కరాచీ, గ్వాదర్ పోర్టుల్లో అప్రమత్త కవాతు చేసి.. సబ్ మెరైన్లను కూడా ఓవరాలింగ్ చేసుకుని సిద్ధం అంటోంది. అక్కడితోనే ఆగలేదు.. తమ గగనతలంలో మన విమానాలకు నో ఎంట్రీ బోర్డే

మిగతా 2లో



## తెలంగాణకు వచ్చిన పాక్ పౌరులు వాఘా సరిహద్దు దాటాలి : డిజిపి

- ఈ నెల 30 లోపు వాఘా సరిహద్దు దాటాలి : డిజిపి జితేందర్

## హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2025




- హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు సదస్సు
- వంద దేశాల నుంచి ప్రతినిధులు రాక
- సమిట్ లో పాల్గొంటున్న 450 మంది ప్రముఖులు పెట్టుబడి అవకాశాలను వివరించనున్న రేవంత్
- సమ్మిట్ కు రానున్న మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

## వడ్ల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం:హరీశ్‌రావు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట నియోజకవర్గం, నంగునూరు మండలం, పాలమాకుల గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వడ్ల కొనుగోలు తీరుపై ఆయన ఆరా తీశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు రూ. 2,320 మద్దతు ధర రావాల్సి ఉండగా గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు దళారులకు రూ. 2 వేలకు మాత్రమే అమ్ముకుంటున్నారని తెలిపారు. గతేడాది

మిగతా 2లో





## అమెరికా కోసమే దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని

- పాక్ రక్షణ మంత్రి ఒప్పుకోలు
- ఉగ్రవాదులకు పాక్ నిధులు, శిక్షణ ఇచ్చింది
- ఈ తప్పిదం పాక్‌కు చేటు తెచ్చిందన్న మంత్రి ఖ్వాజా ఆసిఫ్

# మరణమా.. శరణమా..!

పెట్టేసింది పాకిస్తాన్. వాస్తవాధీన రేఖ దగ్గర పాకిస్తాన్ బలగాలను పెంచుకుంది. ఇలా.. ప్రతీ ఎత్తుగడనూ మన దగ్గర కాపీకొట్టి టిట్‌ఫర్ టాట్ సౌండే ఇస్తూ వస్తోంది పాకిస్తాన్. భారత్ సత్తాను తెలిసి కూడా ఇంతలా బరితెగిస్తున్నాడంటే.. వాడి గొయ్యి వాడే తీసుకున్నట్టు కాదా..?

అంతెందుకు.. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం అంటే మాతో యుద్ధానికి కాలు దువ్వినట్టే.. అదీ చూస్తాం.. అని పాకిస్తాన్ ఫారిన్ మినిస్టర్ పేట్రేగి మాట్లాడేశాడు. తొందరపడి ఏ చిన్న దుస్సాహసం చేసినా దాని పర్యవసానాలు విపరీతంగా ఉంటాయి.. అని మరో కూత కూడా కూశాడు. బిడ్డా కాచుకో.. ఇకమీదట నీకు నిద్రలేని రాత్రులే.. అని బీహార్ గడ్డ మీద నుంచి పాకిస్తాన్‌కు బహిరంగ హెచ్చరికే జారీ చేశారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రెండు దేశాల్లో ఎయిర్‌ఫోర్స్ వార్‌గేమ్స్ షురూ చేశాయి. దీన్ని బట్టి ప్రపంచానికైతే ఒక విషయం క్రిస్టల్ క్లియర్‌గా అర్థమైపోయింది. రెండు దేశాల మధ్య సరిహద్దులు రగులుతున్నట్టు.. యుద్ధ మేఘాలు కమ్ముకున్నట్టు ఓ క్లారిటీ ఐతే వచ్చేసింది.

దారికాచి.. దొంగదెబ్బ తియ్యడంలో వాళ్లే ఫస్ట్. ఆ విధంగా ప్రతీసారీ సూపర్‌సక్సెస్ కొట్టి రాక్షస నవ్వు నవ్వుకుంటోంది పాకిస్తాన్. కానీ.. మనతో నేరుగా తలపడిన ప్రతీసారి.. అడ్డంగా ఓడిపోయి.. బొక్కబోర్లా పడ్డ దిక్కుమాలిన ట్రాక్ రికార్డ్ కూడా పాకిస్తాన్‌దే. అన్నిసార్లు తోకముడిచి పారిపోయినా నిస్సిగ్గుగా మళ్లీ ఎదురుగా వచ్చి నిలబడుతోంది.

తోక జాడించిన ప్రతిసారీ పాపిస్తాన్‌కి మన చేతుల్లో పచ్చడి పచ్చడే అయ్యింది. అణ్వస్త్రాల నుంచి అంగబలం దాకా మనమే బాహుబలి కనుక వార్ వన్‌సైడే అయ్యింది. 1965 నాటి యుద్ధంలో భారత్-పాక్ రెండు దేశాలూ ఎవరికివాళ్లు విక్టరీని క్లెయిమ్ చేసుకున్నప్పటికీ.. అల్టిమేట్‌గా దెబ్బతినింది పాకిస్తానే. ఎక్కువ ప్రాంతాన్ని దక్కించుకున్నది మనం. మిలిటరీ సక్సెస్ భారత్‌దే అని గ్లోబల్ మీడియా అప్పట్లో హెడ్‌లైన్ వార్తలు రాసింది.

తర్వాత 1971లోనూ భారత్ చేతిలో చితికి బతికిపోయింది పాకిస్తాన్. ఈస్ట్ పాకిస్తాన్‌కు విముక్తి కల్పించి, బంగ్లాదేశ్‌కు స్వయంప్రతిపత్తి సాధించి పెట్టి.. జయకేతనం ఎగరేసింది భారత్. 93 వేల మంది పాక్ దళాలు శరణు వేడుకుని లొంగిపోయిన డిసెంబర్ 16ను ఇప్పటికీ విజయ్‌దివస్‌గా సెలబ్రేట్ చేసుకుంటోంది హమారా భారత్ మహాన్. 1999లో జరిగిన కార్గిల్ వార్ కూడా వన్‌సైడే అయ్యింది. పాకిస్తాన్ చొరబాటును సక్సెస్‌ఫుల్‌గా తిప్పికొట్టి, బార్డర్ అవతలికి తరిమికొట్టిన మన జవాన్లు.. కార్గిల్ శిఖరం మీద గెలుపు జెండా ఎగరేశారు. భారత్ 500 మంది జవాన్లను కోల్పోయింది. కానీ.. 4వేలమంది పాక్ ఆర్మీని మట్టికరిపించింది. విశాఖకి రహస్యంగా వచ్చిన పాక్ జలాంతర్గామి పీఎన్ఎస్ ఘాజీని సైతం తుక్కుతుక్కు చేసి సముద్రంలో ముంచేసింది ఇండియన్ నేవీ. ఇలా.. మనతో తలపడ్డ ప్రతీసారీ పాకిస్తాన్‌కి చావుదెబ్బ తప్పలేదు. ఫ్లాష్‌బ్యాక్‌లో ఇన్నేసి పీడకలలు వెంటాడుతున్నా రియాలిటీలోకి రాలేకపోతోంది పాకిస్తాన్. కిందపడ్డా తనదే పైచేయి అంటోంది. పహెల్గామ్ పాశవికానికి పరోక్షంగా బాధ్యత వహిస్తూనే.. కనీస పశ్చాత్తాపం లేకపోయింది. పైగా.. మనతో మళ్లీ కయ్యానికే కాలుదువ్వుతోంది. ఈసారి కనుక సైనికచర్యకు పూనుకుంటే.. దాయాది దేశానికి దయ్యం వదిలిపోవడం ఖాయమేగా?

సరిహద్దుల్లో సీమాంతర ఉగ్రవాదాన్ని భారతదేశం భరించే పరిస్థితుల్లో లేదు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయడమొక్కటే భారత్‌కు ఉన్న మార్గం. అయినా.. స్వీయ రక్షణ కోసం యుద్ధం చేయడం తప్పు కాదుగా..? అవసరమైతే మేమూ మద్దతిస్తాం..! దాదాపు పదేళ్ల కిందటే అమెరికా ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. నిజానికి మనకంటే పాకిస్తాన్‌కే అమెరికాతో ఫ్రెండ్‌షిప్ ఎక్కువ. అటువంటి అమెరికానే మనకు పక్కబలంగా ఉన్నప్పుడు.. మనల్నెవడు ఆపేది..? మన దేశం చేతుల్లో ఉండే చిట్టచివరి.. బలమైన ఆప్షన్ అణుయుద్ధం. దాన్ని కూడా ట్రైచేసే ఆలోచన జరుగుతోంది.

అణు యుద్ధం.. దీని గురించి మాట్లాడుకోవడం.. భయపెట్టడం.. భయపడ్డమే తప్ప ఇంతవరకూ రియాలిటీలో చూసింది లేదు. ఏ దేశానికి ఆ దేశం న్యూక్లియర్ వెపన్స్ కూడబెట్టుకోవడం మీదే దృష్టి పెడుతున్నాయి. అణ్వాయుధాల విషయంలో ప్రస్తుతం 'నో ఫస్ట్ యూజ్' పాలసీ అమల్లో ఉంది. భారత్ మొదటగా తమమీద అణుబాంబు వెయ్యదన్న భరోసాతో ఉంది పాకిస్తాన్. కానీ.. అణ్వాయుధాల విషయంలో భారత్‌ది ఇప్పుడు అప్పర్ హ్యాండ్. గగనతలం, సముద్రతలం, భూమ్మీద మూడు మార్గాల్లో న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించగల సత్తా సాధించింది భారత్. నో ఫస్ట్ యూజ్ పాలసీని కనుక మార్చగలిగితే.. పాకిస్తాన్‌పై భారత్ అణుబాంబులతో యధేచ్ఛగా విరుచుకుపడొచ్చు.

భారత్ ఖాతాలో గరిష్టంగా 180 న్యూక్లియర్ వార్‌హెడ్స్ ఉన్నాయి. అణ్వస్త్ర దేశాల జాబితాలో ఆరో స్థానంలో ఉన్నాం. పాకిస్తాన్ దగ్గర 170 వార్ హెడ్స్ ఉన్నాయి. కానీ%ొ% ఈ ఏడాది ఆ సంఖ్యను 200దాకా పెంచుకున్నట్టు కొన్ని రిపోర్ట్‌లు చెబుతున్నాయి. ఈ లెక్కన మన దేశానికి సమఉజ్జీగా నిలిచింది పాకిస్తాన్. ఒక్కో వార్ హెడ్‌కు ఐదు కిలోల ప్లుటోనియం.. లేదా 15 కిలోల హైలీ ఎన్‌రిచ్‌డ్ యురేనియం అవసరమవుతుంది. భారత్ దగ్గర సుమారు 600 కిలోల ప్లుటోనియం నిల్వ ఉంది. పాక్ దగ్గర 170 కిలోలు మాత్రమే ఉంది. కానీ.. శుద్ధి చేసిన యురేనియం 3.1 టన్నుల మేర నిల్వ ఉంచుకుంది పాకిస్తాన్. పైగా.. ప్లుటోనియం విడుదల చేసే రియాక్టర్లు పాకిస్తాన్ దగ్గర నాలుగు ఉంటే. మన దగ్గర ఒక్కటే ఉంది. ఇది పదేళ్ల కిందట అణుశాస్త్రవేత్తలు వేసిన అంచనా.

ఒకవేళ అణుయుద్ధం అనివార్యమైతే నష్టం ఏ స్థాయిలో ఉంటుంది..? రెండు దేశాలూ కలిసి 100 న్యూక్లియర్ వార్ హెడ్లు ప్రయోగించినా 80 బిలియన్ పౌండ్ల దట్టమైన పొగ రిలీజ్ అవుతుంది. దీంతో 13 కోట్ల మంది దాకా చనిపోయే ప్రమాదముంది. ఇది.. రెండో ప్రపంచ యుద్ధంలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఎక్కువ. పాకిస్తాన్ అణుబాంబులు విసరాలి అనుకుంటే.. భారతదేశంలోని నాలుగు మెట్రో సిటీస్‌తో పాటు జైపూర్, లూథియానా, పుణె, భోపాల్, కోల్‌కతా, లక్నో, నాగ్‌పూర్, అహ్మదాబాద్ నగరాలను కూడా టార్గెట్ చేసే అవకాశముంది.

ఇదంతా అటుంచితే.. అణు యుద్ధం జరిగితే ఓజోన్ పొర సగానికి పైగా దెబ్బతింటుంది. రుతుపవనాలు ప్రభావితమై వానలు పడక వ్యవసాయ రంగాన్ని ఛిద్రం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మంది ఆకలితో అలమటిస్తారు. కానీ.. భారత్-పాక్ మధ్య ఇవాళ్టి టెన్షన్లు అణుయుద్ధం దాకా దారితీసే అవకాశాలు చాలాచాలా తక్కువ. పహల్గామ్‌లో జరిగింది ముమ్మాటికీ నరమేథమే. కానీ.. పాకిస్తాన్ దుస్సాహసాల జాబితాలో ఇదే చివరిది కావాలి. సీమాంతర తీవ్రవాదానికి దీంతోనే ఫుల్‌స్టాప్ పడాలి. మరోసారి పాకిస్తాన్ భారత్ వైపు కన్నెత్తి చూడకూడదు. కశ్మీర్ గురించి మాట్లాడనే కూడదు. ఒకవేళ సైనికచర్యతోనే పాకిస్తాన్ దారికొస్తుందని భావిస్తే.. ప్రస్తుతానికి భారత్ ముందుండే మల్టిపుల్ ఆప్షన్లు ఏంటి..?

2021 నాటి కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం..! నాలుగేళ్లుగా తమ బలగాలను ఆఫ్ఘన్ సరిహద్దుల్లోనూ, బెలూచిస్తాన్ అంతర్గత తీవ్రవాదంతో కొట్లాడ్డానికి వాడుతోంది పాక్ దేశం. ఇప్పుడు మనతో సీజ్‌ఫైర్ రద్దయితే పాక్ సైన్యం మొత్తం ఎల్‌ఓసీ దగ్గరకు రావల్సిందే. ఆ విధంగా పాకిస్తాన్‌పై సైనికపరంగా ఒత్తిడి పెంచే అవకాశం ఇది.

**మిలిటెంట్ బిగ్‌బాసులను మట్టుబెట్టడం..!**

ప్రతీకార చర్యల్లో ఇది చాలా పాత పద్ధతి. మోటు పద్ధతి కూడా. హమస్ చీఫ్‌ను, హెజ్బుల్లా చీఫ్‌ను టార్గెట్ చేసి.. చంపి పాతరేసి ఇజ్రాయెల్ ఎలా సక్సెస్ అయ్యిందో.. మనం కూడా లష్కరే తోయిబా, జైషే మొహ్మద్ పెద్దలను హతమార్చి.. మిలిటెంట్ సంస్థలకు నాయకత్వ లేకుండా చేయడం.

**రంగంలోకి అత్యాధునిక ఫైటర్ జెట్**

ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉన్న అత్యాధునిక ఫైటర్ జెట్‌లు రఫేల్, మిరాజ్ 2000. వీటిని ఉపయోగించి పాకిస్తాన్‌లోని కీలక సైనిక కార్యాలయాలపై దాడులు చేయడం.. భారత్ ముందుండే ఫస్ట్ ఆప్షన్ ఇది. ప్రత్యర్థుల రక్షణ వలయాన్ని చీల్చుకుని మరీ దూసుకుపోయే సత్తా ఉంది మన ఫైటర్ జెట్‌లకు. ఎల్‌వోసీ దగ్గర పాకిస్తాన్ ఎన్నోసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. మేమూ అదే చేశామని ఐక్యరాజ్యసమితి దగ్గర సమర్థించుకోవచ్చు భారత్.

**సర్జికల్ స్ట్రైక్స్**

భారీ టార్గెట్లను గుర్తించి.. సర్జికల్ స్ట్రైక్స్ చేయడం మరో ఆప్షన్. కాకపోతే సర్జికల్ స్ట్రయిక్స్ అనేవి అనూహ్యంగా జరిగేవి. ఇప్పుడు పాకిస్తాన్ అప్రమత్తంగా ఉంది. మన స్ట్రయిక్స్‌ని తిప్పికొట్టినా కొట్టొచ్చు. కానీ.. రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్, కచ్చితమైన ప్లానింగ్‌తో చేస్తే సర్జికల్ స్ట్రయిక్స్‌తో హిట్టు కొట్టొచ్చు.

**మిస్సైళ్లు.. స్నైపర్లతో విరుచుకుపడటం..**

మిస్సైళ్లు.. స్నైపర్లతో విరుచుకుపడటం.. మరో ఛాయిస్. లక్ష్యాల పైకి గురిపెట్టి భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో కాల్పులు జరపొచ్చు. భారీ మోర్టార్లను కూడా వాడొచ్చు. వీటివల్ల చెప్పుకోదగ్గ తీవ్రత ఉండదు. ఇంకా.. లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర శత్రు స్థావరాలు, సరఫరాల మార్గాలు, ఔట్‌పోస్టులను తుడిచి పెట్టొచ్చు. అరేబియా సముద్రంలో మన నేవీ దళాలను అడ్డుగా పెట్టి పాకిస్తాన్ ఓవర్సీస్ వాణిజ్యాన్ని దెబ్బకొట్టొచ్చు. ఇలా అనేకానేక మార్గాల్ని వడగడుతోంది భారత్. సో.. ఏ క్షణంలోనైనా యాక్షన్ పార్ట్‌లోకి దిగి.. పాకిస్తాన్‌కి చుక్కలు చూపించడం ఖాయం..

భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల నేపథ్యంలో భారత త్రివిధ దళాలు.. సైన్యం, వైమానిక దళం, నావికాదళం.. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ)తో పాటు వ్యూహాత్మక ప్రాంతాల్లో తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేశాయి. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సున్నితమైన భద్రతా పరిస్థితుల్లో భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఆయుధాలు, వ్యూహాలను కఠినతరం చేస్తున్నాయి.

శ్రీనగర్ చేరుకున్న ఆర్మీ చీఫ్ సైనికాధికారులతో భేటీ అయ్యారు. జమ్ము కశ్మీర్‌లో భద్రతపై చర్చించారు. ఎల్‌జీ మనోజ్ సిన్హా ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదిని కలిసి తాజా పరిస్థితిని వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉగ్రవాదిని వేటాడి శిక్షించాలని మనోజ్ సిన్హా కోరారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పహల్గామ్ దాడికి ఉగ్రవాదులు ఊహించని రీతిలో ప్రతీకారం ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హెచ్చరించారు. పహల్గామ్ దాడి తరువాత %ూాజ% దగ్గర యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. 740 కిలోమీటర్ల మేర సరిహద్దుల్లో పాకిస్తాన్ బలగాలు కాల్పులు జరుపుతున్నాయి. పాక్ కాల్పులను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది.

భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల నేపథ్యంలో భారత త్రివిధ దళాలు.. సైన్యం, వైమానిక దళం, నావికాదళం.. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ)తో పాటు వ్యూహాత్మక ప్రాంతాల్లో తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేశాయి. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సున్నితమైన భద్రతా పరిస్థితుల్లో భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఆయుధాలు, వ్యూహాలను కఠినతరం చేస్తున్నాయి. భారత సైన్యం నియంత్రణ రేఖ వెంట మొదటి రక్షణ వరుసగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అయితే, ఇటీవలి ఉగ్రవాద సంఘటనల తర్వాత దాని కార్యకలాపాలు మరింత తీవ్రతరమయ్యాయి. రాజస్థాన్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించిన సైన్యం, దీనిని సాధారణ వ్యాయామంగా పేర్కొన్నప్పటికీ, బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. దక్షిణ కాశ్మీర్, ఎల్‌ఓసీ చుట్టూ విక్టర్ ఫోర్స్, రాష్ట్రీయ రైఫిల్స్, పారా స్పెషల్ ఫోర్సెస్ వంటి ప్రత్యేక దళాలు అత్యంత అప్రమత్తతను పాటిస్తున్నాయి. ఇవి ఉగ్రవాద చొరబాట్లకు వ్యతిరేకంగా సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టగలిగే సామర్థ్యం కలిగిన బలగాలు. అదనంగా, బోఫోర్స్, ధనుష్, K-9 వజ్ర హోవిట్జర్‌లతో ఫిరంగిదళం, భీష్మ ట్యాంకులు, స్పైక్, పినాక క్షిపణి వ్యవస్థలతో సరిహద్దు దాడులకు సమర్థవంతమైన కౌంటర్ అటాక్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హెరాన్, స్వదేశీ డ్రోన్‌లతో 24ఐ7 నిఘా కొనసాగుతోంది.భారత వైమానిక దళం) పంజాబ్, జమ్మూ, శ్రీనగర్ వైమానిక స్థావరాల నుంచి Su-30MKI, మిరాజ్-2000, రాఫెల్ ఫైటర్ జెట్‌లను ఎప్పుడైనా గాల్లోకి లేచేందుకు సిద్ధంగా ఉంచింది. ఏప్రిల్-మే 2025 వరకు జరిగే "ఆక్రమన్" వ్యాయామం ఉత్తర, పశ్చిమ సరిహద్దుల్లో వైమానిక సంసిద్ధతను పరీక్షిస్తూ శత్రువుపై వ్యూహాత్మక ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోంది. AWACS, AEW&C విమానాలు పాకిస్తాన్ వైమానిక కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. IAF రాత్రి గస్తీలు, క్విక్ స్ట్రైక్ మిషన్‌లకు సిద్ధంగా ఉంది.

ఈ ఉద్రిక్తతలు భూ, వైమానిక సరిహద్దులపై కేంద్రీకృతమై ఉన్నప్పటికీ, భారత నావికాదళం పశ్చిమ సముద్ర సరిహద్దులో నిఘాను బలోపేతం చేసింది. P-8I పోసిడాన్ విమానాలు పాకిస్తాన్ నావికాదళ కదలికలను పర్యవేక్షిస్తున్నాయి. అరేబియా సముద్రంలో క్షిపణి విధ్వంసక నౌకలు, యుద్ధనౌకలు, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి విమాన వాహక నౌకలు మోహరించి సిద్ధంగా ఉన్నాయి. %ూబ-29, MH-60R హెలికాప్టర్‌లు అప్రమత్తంగా ఉన్నాయి. ఇటీవల ఐఎన్ఎస్ సూరత్ నిర్వహించిన క్షిపణి పరీక్ష దీనికి నిదర్శనం. రాఫెల్-M యుద్ధ విమానాల కొనుగోలుపై ఫ్రాన్స్‌తో ఒప్పందం త్వరలో ఖరారు కానుంది.

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS) నాయకత్వంలో త్రివిధ దళాలు సమగ్ర వ్యూహంతో కలిసి పనిచేస్తున్నాయి. వంటి ఏజెన్సీలతో సమన్వయం ద్వారా ఖచ్చితమైన నిఘా సమాచారం అందుతోంది. DRDO ఉపగ్రహ చిత్రాలు, నిజ-సమయ నిఘా సామర్థ్యాలను పెంచుతున్నాయి. నావికాదళం, రా, కోస్ట్ గార్డ్ సముద్ర నిఘా సమాచారాన్ని పంచుకుంటున్నాయి. భారత త్రివిధ దళాల సమన్వయ సన్నద్ధత దేశం ఏ సవాలైనా ఎదుర్కొనేందుకు పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేస్తోంది. పాకిస్తాన్ నుంచి ఏదైనా రెచ్చగొట్టే చర్య జరిగితే, భారత్ ప్రతిస్పందన మునుపటి కంటే వేగవంతమైనది, ఖచ్చితమైనది, ప్రభావవంతమైనదిగా ఉంటుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గడువు తరువాత ఏ పాకిస్తానీని దేశంలో ఉండనివ్వకండి

గురువారం ప్రకటించింది. మంగళవారం పహల్‌గామ్‌లో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులను బలిగొన్న ఉగ్ర దాడిపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తిరిగి రావలసిందిగా పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారత జాతీయులకు కేంద్రం సలహా ఇచ్చింది. హోమ్ శాఖ మంత్రి స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి గడువు తరువాత భారత్‌లో ఏ పాకిస్తానీ బస చేయకుండా చూడాలని వారిని కోరినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి.

తమ తమ ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, వారిని తిప్పిపంపేలా చూడాలని కూడ ముఖ్యమంత్రులను కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. వీసాల రద్దు ఆదేశం హిందు పాకిస్తానీ జాతీయులకు ఇదివరకే జారీ చేసిన దీర్ఘ కాలిక వీసాలకు వర్తించదు. అవి 'చెల్లుబాటులో ఉంటాయి.' పహల్‌గామ్ దాడికి సీమాంతర సంబంధాలు ఉండడంపై పాకిస్తానీ జాతీయులకు వీసా సర్వీసులను వెంటనే నిలుపుదల చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. 26/11 ముంబయి ఉగ్ర దాడి దరిమిలా దేశంలో పౌరులను లక్ష్యంగా చేసుకున్న హీనమైన ఉగ్ర దాడి అది.

అదనంగా సార్క్ వీసా పొడిగింపు పథకం (ఎస్‌విఇఎస్) కింద భారత్‌కు ప్రయాణించేందుకు పాకిస్తానీ జాతీయులను అనుమతించబోమని, ఎస్‌విఇఎస్ వీసా కింద ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాకిస్తానీ జాతీయుడు ఎవరైనా 48 గంటల్లోగా దేశం వదలి వెళ్లాలని కూడా ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఆ గడువు శుక్రవారంతో ముగిసింది. పహల్‌గామ్ మారణకాండలో పాత్ర ఉన్న ప్రతి ఉగ్రవాదిని, వారి 'మద్దతుదారులను' భారత్ 'గుర్తించి, ఆచూకీ తీసి, శిక్షిస్తుంది' అని, హంతకులను 'భూమి చివరి వరకు ' వెంటాడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం విస్పష్టంగా ప్రకటించారు. మరొక వైపు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దౌత్యపరంగా దాడిని భారత్ ముమ్మరం చేసింది.

గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పార్టీలతో సంబంధం లేకుండా నాయకులు అందరూ ఉగ్రవాదంపైన, ఉగ్ర శిబిరాలపైన కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు. భారత్ అదే సమయంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని వెంటనే నిలిపివేస్తున్నట్లు కూడా పాకిస్తాన్‌కు తెలియజేసింది. ఒప్పందం షరతులను పాక్ ఉల్లంఘించిందని భారత్ ఆరోపించింది.

# తెలంగాణకు వచ్చిన పాక్ పౌరులు వాఘా సరిహద్దు దాటాలి : డిజిపి

హైదరాబాద్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో డీజీపీ జితేందర్ అప్రమత్తం అయ్యారు. తెలంగాణకు వచ్చిన పాకిస్థానీయులకు డిజిపి కీలక ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థానీయులకు వీసాలను కేంద్రం నిలిపివేసిందని, ఇప్పటికే వీసాలు పొందిన వారికి ఈ నెల 27 వరకు గడువు ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 200 పైచిలుకు పాకిస్తానీలు ఉన్నారని సమాచారం అందడంతో హైఅలర్ట్ ప్రకటించారు. తక్షణమే తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వదిలి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామని, ఆలోపే వెళ్లిపోవాలని ఆదేశించారు. మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని, ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు.

అక్రమంగా తెలంగాణలో ఉండాలనుకుంటే ఊరుకునేది లేదని.. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 30 వరకు అటారి వాఘ బార్డర్ ఓపెన్ ఉంటుంది. హైదరాబాద్‌లో 208 మంది పాకిస్తానీయులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై నిఘా పెట్టామని తెలిపారు. అంతకుముందు.. పాకిస్తానీయులు 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు.ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.

తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్తానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

**వీసా రద్దు విధానం**

హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం,అమిత్ షా ముఖ్యమంత్రులను వారి రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తాన్ పౌరుల జాబితా తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. పాకిస్తాన్ పౌరుల ప్రస్తుత వీసాలన్నీ 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దు అవుతాయి. అయితే వైద్య వీసాలు 2025 ఏప్రిల్ 29 వరకు చెల్లుబాటులో ఉంటాయి. దీనితోపాటు పాకిస్థాన్‌లో ఉన్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా పాకిస్తాన్ నుంచి తిరిగి రావాలని ప్రభుత్వం సూచించారు. అధిక ప్రాధాన్యతాక్రమంలో దీన్ని తీసుకోవాలని ఆయా రాష్ట్రాల్లో శాంతిభద్రతలను కాపాడాలని అమిత్‌షా ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వారి వీసాలను రద్దు చేసే ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం చేయకూడదని కూడా ఆయన అన్నారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తి కావడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో కలిసి మరింత క్లోజ్‌గా పనిచేస్తోందని సమాచారం.

**పాకిస్తాన్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతలు**

పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారతదేశం న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు సైనిక సలహాదారులను బహిష్కరించింది. ఇస్లామాబాద్‌లోని తన హైకమిషన్‌లో సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కి కుదించింది.

దీనికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ తన గగనతలంలోకి భారత్ విమానాలను నిషేధించింది. భారతదేశంతో అన్ని వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేసింది. సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయాలనే భారతదేశ నిర్ణయాన్ని పాకిస్తాన్ 'యుద్ధ చర్య'గా అభివర్ణించింది.

## అవహేళన తప్ప కిషన్‌రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదు..

దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం, చేయూత ఆశించడం ప్రజల సార్వభౌమాధికార హక్కు అని గుర్తు చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

దమ్ముంటే మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేయండి.. చూద్దాం అంటూ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విరిరారు. భాష అనేది ప్రజలు ఇష్టంతో నేర్చుకునేది మాత్రమేనని, బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని స్పష్టం చేశారు.

అవహేళన తప్ప కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే.. నా హస్తిన ప్రయాణమని, దాన్ని కూడా రాజకీయం చేస్తారా..? అంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

"నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది తీవ్రంగా సంక్షోభంలో కూరుకుపోతుంది. సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి. బీజేపీ కుట్రలను సాగనివ్వం.. ధీటుగా ఎదుర్కొంటాం" అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు."తమిళనాడుకు మెట్రోకు అనుమతిస్తారు కానీ తెలంగాణకు ఎందుకివ్వరు. కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రోకు అనుమతులు ఇవ్వడంలేదు. ఎప్పటిలోగా మెట్రోకు అనుమతులు తెస్తారో కిషన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. మూసీకి నిధులు అడిగితే అవహేళన చేస్తున్నారు. సబర్మతిని, గంగానది, యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేయొచ్చు కానీ మేం మూసీని ప్రక్షాళన చేయొద్దా? ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏమైనా తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి" అని రేవంత్ డియాండ్ చేశారు.

కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి లేకనే కులగణనపై విమర్శలు చేస్తున్నారు. కులగణనలో పాల్గొనాలని కెసిఆర్‌ను కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు డిమాండ్ చేయడంలేదు? లోపాలు ఉన్నాయని విమర్శించేవారు ఎక్కడ లోపాలు ఉన్నాయో చెప్పండి" అంటూ సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేయాలనుకునే కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి

పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2025

హైదరాబాద్ -పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ % 2025 నేడు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. నగరంలోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), నోవాటెల్‌లో రెండు రోజుల పాటు ఈ సమ్మిట్ జరగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం లభించింది.కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సాంప్రదాయబద్ధమైన బోనాలు, డప్పు చప్పుళ్లతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను తెలియజేసే ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ సందర్శకులకు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించనుంది. ఈ అత్యంత ముఖ్యమైన సమ్మిట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొననున్నారు.

అంతేకాకుండా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)కి చెందిన అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ వంటి ప్రముఖులు కూడా ఈ సదస్సులో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో న్యాయం, శాంతిని నెలకొల్పడం, అహింసా మార్గాన్ని ప్రోత్సహించడం ఈ సమ్మిట్ ప్రధాన ఉద్దేశాలు. రానున్న రెండు రోజుల్లో వివిధ దేశాల ప్రతినిధులు పెట్టుబడుల అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు, శాంతి స్థాపన వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరపనున్నారు. ఈ సమ్మిట్ ప్రపంచ వేదికపై భారతదేశ ప్రాముఖ్యతను మరింతగా చాటిచెబుతుందని భావిస్తున్నారు.

## వడ్ల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం:హరీశ్‌రావు

వానాకాలంలో మొత్తం లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి కేవలం 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం సేకరించగలిగిందని గుర్తుచేశారు. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని పేర్కొన్నారు. ఈ యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అనుమానం వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో కూడా సగం మందికే చేశారని ఎద్దేవా చేశారు. రైతు బంధు సైతం వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాల వరకే ఇచ్చారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 0 వేల ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ఆయ జిల్లాల కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని హైదరాబాద్‌లో గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ నంగునూరు మండలంలో ధాన్యం అమ్మిన రైతులకు వారం రోజులైనా డబ్బులు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. నాసిరకం గన్నీ బ్యాగులతో హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. అటు అకాల వర్షాలు, ఇటు రైతుబంధు, మరోపక్క మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆయన వెంట మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## అమెరికా కోసమే దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని

**లండన్ :** పాశ్చాత్య దేశాల కోసం తమ దేశం ఉగ్రవాదుల సంస్థలకు దన్నుగా నిలుస్తున్నదని. శిక్షణ ఇస్తున్నదని, నిధులు సమకూరుస్తున్నదని పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అంగీకరించారు. ఈ తప్పిదం పాకిస్తాన్‌కు చేటు తెచ్చిందని ఆయన చెప్పారు. పహల్‌గామ్‌ల ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్తాన్ స్పందన, ఉగ్రవాదంపై వైఖరి గురించి స్కై న్యూస్‌కు ఇంటర్వ్యూలో పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్‌ను న్యూస్ ప్రెజెంటర్ యాల్దా హకీమ్ ప్రశ్నించారు. ఇటీవల పహల్‌గామ్‌లో ఉగ్ర దాడిలో 26 మంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. 'సార్, ఈ ఉగ్ర సంస్థలను సమర్థిస్తున్న, శిక్షణ, నిధులు ఇస్తున్న సుదీర్ఘ చరిత్ర పాకిస్తాన్‌కు ఉందని అంగీకరిస్తారా' అని హకీమ్ అడిగారు. 'నిజమే. మూడు దశాబ్దాలుగా యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌తో సహా పాశ్చాత్య దేశాల కోసం మేము ఈ దరిద్రపు పని సాగిస్తున్నాం' అని ఆసిఫ్ సమాధానం ఇచ్చారు. 'అది పొరపాటే. దాని వల్ల మేము నష్టపోయాం. అందుకు మీరు నాతో ఇలా అంటున్నారు. మేము సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా, ఇంకా 9/11 తరువాత యుద్ధంలో మేము చేరి ఉండకపోతే, పాకిస్తాన్‌దీ తిరుగులేని ట్రాక్ రికార్డు' అని ఆయన అన్నారు. 'ఈ ప్రాంతంలో ఏమి సంభవించినా పాకిస్తాన్‌ను నిందించడం అగ్ర రాజ్యాలకు ఎంతో సౌకర్యంగా ఉంటున్నది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా 19810 దశకంలో వారి పక్షాల పోరాడినప్పుడు, ఈనాటి ఈ ఉగ్రవాదులు వాషింగ్టన్‌లో విందు చేశారు. ఆతరువాత 9/11 దాడులు జరిగాయి. మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. అప్పట్లో మా ప్రభుత్వం పొరపాటు చేసిందని నా భావన' అని ఆయన తెలిపారు.

# 30న తాండూరులో జరిగే పూలే అంబేద్కర్ జన జాతర్లను జయప్రదం చేయండి. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్ నవీన్.

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా......భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 30న ఉదయం 10 గంటలకు తాండూర్ పట్టణం లో జరుగు పూలే,అంబేద్కర్ జన జాతర సభకు ముఖ్య అతిథులుగా "ఎమ్మెల్సీ, ప్రముఖ ప్రజా వాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న,కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు" గార్లు విచ్చేస్తున్నారు.పూలే అంబేద్కర్ జన జాతర సభ ను నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ పిలుపు ఇచ్చిందిలి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు.మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు.నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో



ముంచుతుందనివారు. విమర్శించారు.దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలామెరుగుపడుతుందన్నారుదేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు.రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు.జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు.ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు. ఏప్రిల్ 30 న ఉదయం 10 గంటలకు తాండూర్ లో జరిగే జన జాతరలో ఎమ్మెల్సీ, ప్రముఖ ప్రజా వాగ్గేయ కారుడు గోరేటి వెంకన్న ,కేవీపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు ,కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ సామజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.కళాకారులచే అట పాట మాట కార్యక్రమాలు,డప్పు లు కోలాటం ఇతర సంసృత కార్యక్రమంలు వుంటాయని అన్నారు.పెద్ద ఎత్తున ప్రజలు పుర ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# మేడేను జయప్రదం చేయండి

**మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం చట్టాలను, హక్కులను కాపాడుకోవాలి.**

**మే 20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి.**

**బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపు.**

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1వ తేదీన మేడే ను జయప్రదం చేయాలని, మే 20న అఖిలభారత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే – మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు. ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మేము ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఇవాల్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంత పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని




బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా, వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు. బిజెపి దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, హిందూ విశ్వ పరిషత్ లాంటి అభివృద్ధి నిరోధక సంస్థలు అభ్యుదయ ప్రగతిశీల శక్తులపై మైనార్టీ, దళిత, సామాజిక తరగతులపై దాడులు చేసి అఘాయిత్యాలకు పాల్పడుతుందన్నారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను, పాలకవర్గాలను కూల్చడానికి, కార్మికులు వారి హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి 2025 మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అయిన మేడే మే 1వ తేదిన అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు మేడేను, దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల్లో, వాడ,వాడల్లో మేడే రోజున జెండాలు ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, ఆంజనేయులు, హన్మంత్, నవీన్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భారత పర్యాటకులపై ఉగ్ర దాడి ఏమైనా చర్య.



**జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొడక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం**

**ఉగ్ర దాడులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింల నిరసన.**

**-జుమ్మా ప్రత్యేక నమాజులో ముస్లింల నిరసన**

**ఉగ్రదాడిలో గాయపడిన క్షతగాత్రులకు ప్రగడ సానుభూతి.**

**జిల్లా మైనారిటీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం.**

సత్యమేవ జయతే, టేక్మాల్ జమ్ము కాశ్మీర్ లోని పహల్గం సమీపంలో మొన్న జరిగిన దాడిని ఏమైనా చర్యని ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ జిల్లా ముస్లిం మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ ఏ సలీం అన్నారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ టేక్మాల్ మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం ప్రత్యేక నమాజు సందర్భంగా మండల ముస్లిం మైనార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలను ధరించి ప్రార్థనలో పాల్గొని అనంతం ఉగ్రదాడిలో చనిపోయిన 27 మంది భారత పర్యాటకులకు సంతాపం తెలిపారు. అనంతరం హిందుస్థాన్ జిందాబాద్, పాకిస్తాన్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదులు భారత పర్యాటకులను 27 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ ముస్లిం సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అన్ని మస్జిద్ లలో ముస్లింలు నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం మాట్లాడుతూ. మత ఉగ్ర సంస్థలకి భారత ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దాడులు చనిపోయిన గాయపడిన బాధితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని కోరారు. భారత్ పై ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకున్న మైనార్టీ సోదరులందరూ మద్దతుగా నిలుస్తామన్నారు. అవసరమైతే దేశం కోసం మా ప్రాణాలను సైతం అర్పిస్తామని వారు తెలిపారు.

ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ మైనార్టీ నాయకులు, మౌలానా షహర్, యార్ ఖాన్, సయ్యద్ వసీం, జమీర్, నదీమ్, హౌస్ చిట్కి, సయ్యద్ రెహమాన్, ఆసిఫ్, దస్తగిర్, పటేల్, హెూలీ, సయ్యద్ ఇమ్రాన్, జహీర్, షహీద్, చిన్న వసీం, రైహ్మాత్, సల్మాన్, హాఫేజ్, నాజిం, షేక్ అహ్మద్, రెహమాన్, ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27 చలో వరంగల్ ను జయప్రదం చేయండి. వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుంది వారు అన్నారు
కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు
కాంగ్రెస్ ప్రభుత్వానికి కెసిఆర్ తగినంత సమయం ఇచ్చి నాప్పటికీ ప్రభుత్వం ఆరోగ్యాలంటులను అమలు చేయడంలో విఫలమైంది పేర్కొన్నారు.
యావత్ తెలంగాణ మొత్తం సిల్వర్ జూబ్లీ వరంగల్ సభలో కెసిఆర్ ఏం మాట్లాడతారు అనేది ఎదురుచూస్తున్నారు అన్నారు
రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు అధికారంలోకి వచ్చిన సంతోషం కన్నా రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వము అని భయం ఎక్కువ పట్టుకుంది అన్నారు
గ్రామ గ్రామం తెలంగాణ నలుమూలల నుండి స్వచ్ఛందంగా ప్రజలు తల్లి వస్తున్నారని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితులు లేవు అన్నారు.
వరంగల్లో కెసిఆర్ సభ ఏర్పాట్ల పైన కాంగ్రెస్ ఫేక్ సోషల్ మీడియా దృష్ట ప్రచారాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భూ భారతి రైతు అవగాహనా కార్యక్రమాలు ఉండడంతో ఈ నెల 28న జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేశామని అన్నారు. తదుపరి మే నెల 5వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరెట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని కలెక్టర్ కోరారు.


## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు





సత్యమేవజయతేబిమనూర్మనూర్ మండల పరిధిలోని దుధగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని గట్ లిగంపల్లి గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా 5 లక్షల రూపాయల వారికి విడతల వారిగా ఇచ్చి వారి సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచించి ఆ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ సర్పంచులు శేరి రాజు, బ్రహ్మానందరెడ్డి,ధనరాజ్ పాటిల్, చందు పాటిల్, సంజీవ రెడ్డి, గుండు గౌండ,గట్ లింగంపల్లి, దుధగోండ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు అందజేత



సత్యమేవ జయతే/హత్నూర: మండల పరిధిలోని పన్యాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నర్సమ్మ మల్లయ్య కూతురు వివాహానికి గ్రామానికి చెందిన రైతు గంట బోయిన దత్తాత్రి నాగమణి కుటుంబ సభ్యులు పుస్తె మెట్టెలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రతి ఏటా పేద కుటుంబంలోని పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతు బిడ్డగా పేదలకు సహాయం చేయాలన్నది తన ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని సేవే లక్ష్యంగా పని చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూడూరు మండలం పరిధిలోని మీర్జాపురం ఎస్ ఆర్ మైనింగ్ లో ప్రమాద వశాత్తూ చనిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి..

సత్య మేవ జయతే వికారాబాద్. జిల్లా........ కర్ణాటక రాష్ట్రానికి చెందిన కార్మికుడు అజయ్ మోతీలాల్ జాదవ్ కుటుంబానికి 30లక్షలు మైనింగ్ కంపెనీ, ప్రభుత్వం నుండి 30లక్షలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్‌లి చేస్తున్నాది శుక్రవారం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీ వద్దకు వచ్చిన కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ పూడూరు మండల పరిధిలోని మీర్జాపూర్ ఎస్సార్ మైనింగ్ లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చనిపోయాడు చనిపోయిన అజయ్ యాదవ్ కుటుంబానికి మైనింగ్ అధికారులు మైనింగ్ యాజమాన్యం లేబర్ వలస కార్మికుల యాక్ట్ ప్రకారం ప్రభుత్వం తరఫున 30 లక్షలు, మైనింగ్ యాజమాన్యం తరఫున 30 లక్షలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. మైనింగ్ అధికారులు వెంటనే ఎస్సార్ మైనింగ్ ఏరియా లో పరిశీలించి అక్రమంగా మైనింగ్ చేస్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడ పనిచేస్తున్న కార్మికులకు కనీస వసతులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా




చర్యలు తీసుకోవాలని ఎస్ ఆర్ మైనింగ్ పై చట్ట పరమ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా కార్మిక సంఘం స్టారపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నము. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సిఐటియు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు..

# జిల్లాలో పోలీసుల ముమ్మర తనిఖీలు ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..... వికారాబాద్ జిల్లాలో శుక్రవారం నాడు పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, జిల్లా బీడీ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు తాండూర్ మరియు పరిగి పట్టణాలలో విస్తృత తనిఖీలు చేపట్టాయి.ఈ తనిఖీల సందర్భంగా, ప్రజలు అధికంగా ఉండే రద్దీ ప్రాంతాలు, తాండూర్ మరియు పరిగి బస్ స్టాండ్‌లు, అలాగే తాండూర్ రైల్వే స్టేషన్ పరిసరాలలో ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగింది. అవాంఛనీయ వస్తువులు, అనుమానాస్పద పదార్థాలు మరియు నార్కోటిక్స్ (మాదకద్రవ్యాలు) వంటి వాటిని గుర్తించేందుకు ఈ తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్రతే మా ప్రథమ కర్తవ్యం,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే, అనుమానాస్పద వస్తువులు మరియు నార్కోటిక్స్ రవాణాను అరికట్టేందుకు ఈ ప్రత్యేక తనిఖీలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలలో ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించగలం అని ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో బీడీ టీమ్ మరియు బాంబ్ స్క్వాడ్ సిబ్బంది అత్యాధునిక పరికరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు..

# కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు-ఎంసీ నల్లారెడ్డి

జోగులాంబ గద్వాల//సత్యమేవ జయతే కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాను ఈ దాడి భారతదేశాన్ని తీవ్రంగా కలచివేసింది మరియు అంతర్జాతీయంగా కూడా తీవ్రంగా ఖండించబడింది.

ఈ దాడిలో మరణించినవారు ప్రధానంగా హిందూ మతస్థులు కాగా, దాడి సమయంలో దుండగులు వారి మతాన్ని నిర్ధారించేందుకు వారి పేర్లు అడిగి, మతపరమైన పరీక్షలు నిర్వహించి మరీ చంపారు.ఈ దాడి 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత భారతదేశంలో జరిగిన అత్యంత ఘోరమైన పౌరులపై దాడిగా భావిస్తున్నాను.




ఈ దాడి అనంతరం భారత ప్రభుత్వం పలు ప్రతిస్పందనలు చేపట్టినందుకు గర్వపడుతున్నాను, వాటిలో పాకిస్తాన్‌తో ఉన్న ఇండస్ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం, పాకిస్తాన్ పౌరుల వీసాలను రద్దు చేయడం, భద్రతా బలగాలను మోహరించడం.

ఉగ్రవాద సంస్థలను భూపతాళానికి తొక్కేసేలా చర్యలు తీసుకోవాలని, టెర్రరిజం అణచివేతకు కఠిన నిర్ణయాలు తీసుకోవాలి అని

భారత ప్రభుత్వాన్ని కోరుకుంటూ,

ఈ దాడి బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌కల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన కీఎఎశే రత్న నాయక్ కూతురు వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పీటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్ గౌడ్ తార్య నాయక్, నాయకులు నారాయణ,జనార్ధన్ సార్, గోప్య నాయక్,రాములు,అంజన్న, నర్యా నాయక్,భూమయ్య, తదితరులు ఉన్నారు.

## బి ఎస్ పి మరియు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరికలు: మెతుకు ఆనంద్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... బంట్వారం మండలం సల్బతాపూర్ మరియు మద్వాపూర్ గ్రామానికి చెందిన బి ఎస్ పి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్, అభిలాష్, మల్లయ్య, శ్రీశైలం, గణేష్, నవీన్, శ్రీశైలం, అజయ్ మహేందర్ తదితరులు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది

ఈ మేరకు డాక్టర్ మెతుకు ఆనంద్ వారికి గులాబీ కండువా కప్పి బి ఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి పదేండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అడగకముందే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలన మరియు ప్రజా సంక్షేమం అస్తవ్యస్తంగా మారాయని అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బంట్వారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లపురం శ్రీనివాస్, బంట్వారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ ముదిరాజ్, నాయకులు ప్రవీణ్ గోరె మియా, నర్సింలు, వీరేశం, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు





సత్యమేవజయతే నారాయణఖేడ్‌జుక్కల్ మండల్ చిన్న గుల్ గ్రామానికి చెందిన వెంకట్ రావు పాటిల్ కుమారుడి వివాహం చిన్న గుల్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో మరియు కంగ్టి మండలం చౌకన్ పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు బాబు దేశాయ్ కుమారుడి వివాహం బిచ్కుందలో జరుగగా హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో అంతు పటేల్,శివాజీ పటేల్,రాజు పటేల్,జడ్పీటీసీ దాదారావు పటేల్,చెన్ బసప్ప,సంగమేష్,ప్రకాష్ గ్రామస్తులు తదితరులు కలరు.

# ఉన్మాదం.. 16ఏళ్ల బాలిక పాదాలకు మేకులు కొట్టి.. పైశాచికం..!

బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో అత్యంత దారుణ ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. 16 ఏళ్ల మైనర్ బాలికను పాశవికంగా హత్య చేశారు దుండగులు. హంతకులు బాలిక పాదాలకు ఇనుప మేకులు కొట్టి, మూడు అడుగుల మేర మట్టిలో పాతిపెట్టారు. సియారి నది ఒడ్డున మృతదేహం లభ్యమైంది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.%బీహార్‌లో ఒళ్లు గగుర్పాటు గురి చేసే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ముజఫర్‌పూర్ జిల్లాలోని గయాఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 16 ఏళ్ల బాలికను అత్యంత దారుణంగా పాశవికంగా హతమార్చారు. హంతకుడు ఆ అమ్మాయి రెండు కాళ్ళలోకి ఇనుప మేకులు కొట్టాడు. అలాగే, ఆమె శరీరంపై ఉప్పు చల్లి మట్టిలో పాతిపెట్టారు. ఆ యువతి శరీరంపై అనేక చోట్ల గాయాల గుర్తులు కనిపించాయి. దర్యాప్తులో భాగంగా చివరికి మహురా గ్రామంలోని సియారి నది ఒడ్డున మట్టి కింద పాతిపెట్టిన మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది చూసి పోలీసులు నిర్ఘాంతపోయారు.గైఘాట్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని మహురా గ్రామంలోని సియారి నది సమీపంలోని గొయ్యిలో పాతిపెట్టిన మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. ఆ టీనేజర్ మృతదేహం ఆమె ఇంటి నుండి రెండు కిలోమీటర్ల దూరంలో లభ్యమైంది. రహస్య సమాచారం ఆధారంగా, పోలీసులు గాలింపు తర్వాత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూ వివాదం కారణంగానే హత్య జరిగి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి దగ్గర బంధువుపై హత్య ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటన తర్వాత అందరూ తమ ఇళ్లను వదిలి పారిపోయారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.మృతురాలిని పిరౌచా నివాసి అయిన రామ్ బాబు రామ్ కుమార్తె రీమా కుమారిగా గుర్తించారు. మృతదేహం దొరికినట్లు సమాచారం అందడంతో, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. %ఖీూా% బృందం సంఘటన స్థలం నుండి నమూనాలను సేకరించింది. ఇంట్లో తల్లి, కూతురు మాత్రమే నివసిస్తున్నారు. కొడుకు ఢిల్లీలో నివసిస్తూ ఉద్యోగం చేస్తున్నాడు. రెండు రోజులుగా కూతురు కనిపించకుండా పోయిన తర్వాత, కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికారు. కానీ ఆమె గురించి ఎటువంటి సమాచారం దొరకలేదు. దీని తర్వాత, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా ఆ అమ్మాయి కనిపించడం లేదని మృతురాలి తల్లి ఫిర్యాదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ అభిషేక్ కుమార్ తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేస్తుండగా, సియారి నది దగ్గర ఒక మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందింది. సమాచారం ఆధారంగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ అమ్మాయి రెండు కాళ్లలో పెద్ద ఇనుప మేకులు దిగగొట్టిన తర్వాత ఆమె శరీరం మూడు అడుగుల లోతున మట్టిలో పాతిపెట్టారు.

# పాకిస్థాన్‌పై ఇండియా దాడి చేస్తే.. ఈ ముస్లిం దేశాలు ఎవరి వైపు ఉంటాయి?



పాకిస్థాన్‌పై ఇండియా దాడి చేస్తే.. ఈ ముస్లిం దేశాలు ఎవరి వైపు ఉంటాయి? పాక్‌కు ఎవరు అనుకూలం

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. భారతదేశం పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంది. సౌదీ అరేబియా, యూఏఈ, ఇండోనేషియా, ఈజిప్ట్ వంటి దేశాలు భారతదేశ వైఖరికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. అలాగే పాకిస్థాన్ కు ఎవరు మద్దతు ఇచ్చే ఛాన్స్ ఉందో చూద్దాం..

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని భారతదేశం ఆరోపించింది. సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం, పాకిస్తాన్ పౌరుల వీసాలను రద్దు చేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి కఠినమైన చర్యలు తీసుకుంది భారత ప్రభుత్వం. సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేస్తామని బెదిరించడం ద్వారా పాకిస్తాన్ కూడా ప్రతీకార చర్యలు చేపట్టింది. ఇటువంటి పరిస్థితిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం దేశాల వైఖరి ఎలా ఉంటుందనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఎందుకంటే కొన్ని సార్లు వారి పాత్ర కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

సౌదీ అరేబియా, యూఏఈ, ఇండోనేషియా, ఈజిప్ట్ వంటి దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన దేశ వైఖరిని సమర్థిస్తాయి. ఇండియా చేపడుతున్న చర్యలు ప్రపంచ భద్రతకు కూడా అవసరమని భావిస్తున్నాయి. ఈ దేశాల మద్దతు దౌత్యపరంగానే కాకుండా వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలకు కూడా ముడిపడి ఉంది. ఈ దేశాల ప్రయోజనాలు ఇండియాతో ముడిపడి ఉన్నందున.. వీటి మద్దతు పూర్తిగా మనకే ఉండే అవకాశం ఉంది.

సౌదీ అరేబియా..

సౌదీ అరేబియా, భారత్ మధ్య ఇంధన భద్రత ఒక ప్రధాన సమస్య. సౌదీ అరేబియా నుండి ఇండియా ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది. సౌదీ అరేబియా భారతదేశంలో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడులు పెడుతోంది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ 'విజన్ 2030'లో ఇండియా ముఖ్యమైన భాగస్వామి. అందుకే సౌదీ అరేబియా భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలను బహిరంగంగా ఖండిస్తోంది.

యూఏఈ..

గత దశాబ్దంలో యూఏఈ, భారతదేశం మధ్య సంబంధాలు చారిత్రాత్మక శిఖరాలకు చేరుకున్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 85 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇండియా మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి యూఏఈనే, అలాగే ఇండియా, యూఏఈకి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఇది కాకుండా, యూఏఈలో పెద్ద సంఖ్యలో భారతీయ కార్మికులు ఉన్నారు. వారి వల్ల రెండు దేశాలకు ప్రయోజనం చేకూరుతోంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశ భద్రతకు వ్యతిరేకంగా ఉన్న ఏ దేశంతోనూ యూఏఈ నిలబడదు.

ఇండోనేషియా, ఈజిప్ట్..

ఇండోనేషియా, ఈజిప్ట్ కూడా అనేక రంగాలలో భారతదేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. సముద్ర భద్రత, పర్యాటకం, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో భారతదేశం ఇండోనేషియాతో సహకరిస్తోంది. ఇటీవల భారత ప్రభుత్వం ఈజిప్టుతో రక్షణ, విద్యలో కొత్త ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ దేశాలకు భారతదేశం ఒక పెద్ద మార్కెట్ మాత్రమే కాదు, స్థిరమైన, నమ్మకమైన భాగస్వామి కూడా.

బంగ్లాదేశ్..

బంగ్లాదేశ్ తటస్థంగా ఉండగలదు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలో ఉంది. దాని అధిపతి మిస్టర్ యూనస్ నిరంతరం భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కానీ ఈ విషయంలో భారతదేశాన్ని వ్యతిరేకించగల లేదా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వగల ధైర్యం బంగ్లాదేశ్ చేయలేదు. అందుకే బంగ్లాదేశ్ తటస్థ పాత్ర పోషించే అవకాశం ఉంది.

టర్కీ..

టర్కీ వంటి దేశాలు తటస్థంగా ఉండటానికి ప్రయత్నించవచ్చు. టర్కీ సాంప్రదాయకంగా పాకిస్తాన్‌కు మద్దతుదారుగా ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఇండియాతో వాణిజ్యం, పర్యాటక రంగంలో పెరుగుదల కారణంగా ప్రత్యక్ష ఘర్షణను నివారించాలని కోరుకుంటోంది. టర్కీ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే ఒత్తిడిలో ఉంది. రెండు దేశాల మధ్య యుద్ధం వస్తే.. ఏ దేశానికి మద్దుతుగా నిల్చున్నా.. వారికి అంతర్జాతీయంగా ఇబ్బందిలు కలిగే అవకాశం ఉంది.

ఖతార్..

ఖతార్ పరిస్థితి కూడా టర్కీలానే అలాగే ఉంది. ఖతార్‌లో పెద్ద సంఖ్యలో భారతీయులు పనిచేస్తున్నారు. రెండు దేశాలు గ్యాస్, ఇంధన రంగంలో ముఖ్యమైన ఒప్పందాలను కలిగి ఉన్నాయి. అదనంగా, ఖతార్ ప్రపంచ మధ్యవర్తిగా తన పాత్రను కొనసాగించాలని కోరుకుంటుంది, కాబట్టి ఒక దేశానికి బహిరంగంగా మద్దతు ఇవ్వడం దాని దౌత్య స్థానాన్ని బలహీనపరుస్తుంది. అందువల్ల, ఖతార్ వంటి శక్తులు ఈ సంక్షోభంలో సమతుల్య విధానాన్ని అనుసరించవచ్చు.

ఆఫ్ఘనిస్తాన్..

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు చాలా కాలంగా దెబ్బతిని ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులలో ఇండియా పెట్టుబడులు పెట్టింది. ఇది రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంచింది. అదే సమయంలో భారతదేశం ప్రతి క్లిష్ట సమయంలోనూ ఆఫ్ఘనిస్తాన్‌కు అండగా నిలిచింది. కాబట్టి పాకిస్తాన్‌కు ఆఫ్ఘనిస్తాన్ అస్సలు మద్దతు తెలిపే అవకాశాలే లేదు.

ఇక పోతే.. పాకిస్తాన్‌కు ఇప్పటి వరకు ఏ దేశం కూడా బహిరంగ మద్దతు ఇవ్వలేదు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకుంటున్న చర్యలను అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకుంది. ఉగ్రవాదంపై పాకిస్తాన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఇది పాకిస్తాన్ దౌత్య స్థానాన్ని బలహీనపరుస్తుంది. ఈసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ మద్దతును కూడగట్టడంలో భారత్ విజయం సాధించిందని చెప్పవచ్చు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, జపాన్ వంటి దేశాలు భారతదేశ వైఖరికి మద్దతు ఇచ్చాయి. అయితే చైనా మాత్రం పాకిస్తాన్‌కు కాస్త హెల్ప్ చేసే ఛాన్స్ ఉంది.

# ఇండో-పాక్ ఉద్రిక్తతల నడుమ త్రివిధ దళాల ఉమ్మడి వ్యూహం.. భారత సైన్యం అప్రమత్తం!



భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల నేపథ్యంలో భారత త్రివిధ దళాలు.. సైన్యం, వైమానిక దళం, నావికాదళం.. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)తో పాటు వ్యూహాత్మక ప్రాంతాల్లో తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేశాయి. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సున్నితమైన భద్రతా పరిస్థితుల్లో భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఆయుధాలు, వ్యూహాలను కఠినతరం చేస్తున్నాయి. శ్రీనగర్ చేరుకున్న ఆర్మీ చీఫ్ సైనికాధికారులతో భేటీ అయ్యారు. జమ్మూ కశ్మీర్‌లో భద్రతపై చర్చించారు. ఎల్‌జీ మనోజ్ సిన్హా ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదిని కలిసి తాజా పరిస్థితిని వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉగ్రవాదిని వేటాడి శిక్షించాలని మనోజ్ సిన్హా కోరారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పహల్గామ్ దాడికి ఉగ్రవాదులు ఊహించని రీతిలో ప్రతీకారం ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హెచ్చరించారు. పహల్గామ్ దాడి తరువాత %రూాజ% ధగ్గర యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. 740 కిలోమీటర్ల మేర సరిహద్దుల్లో పాకిస్తాన్ బలగాలు కాల్పులు జరుపుతున్నాయి. పాక్ కాల్పులను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది.

భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల నేపథ్యంలో భారత త్రివిధ దళాలు.. సైన్యం, వైమానిక దళం, నావికాదళం.. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ)తో పాటు వ్యూహాత్మక ప్రాంతాల్లో తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేశాయి. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సున్నితమైన భద్రతా పరిస్థితుల్లో భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఆయుధాలు, వ్యూహాలను కఠినతరం చేస్తున్నాయి. భారత సైన్యం నియంత్రణ రేఖ వెంట మొదటి రక్షణ వరుసగా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అయితే, ఇటీవలి ఉగ్రవాద సంఘటనల తర్వాత దాని కార్యకలాపాలు మరింత తీవ్రతరమయ్యాయి. రాజస్థాన్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించిన సైన్యం, దీనిని సాధారణ వ్యాయామంగా పేర్కొన్నప్పటికీ, బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. దక్షిణ కాశ్మీర్, ఎల్ఓసీ చుట్టూ విక్టర్ ఫోర్స్, రాష్ట్రీయ రైఫిల్స్, పారా స్పెషల్ ఫోర్సెస్ వంటి ప్రత్యేక దళాలు అత్యంత అప్రమత్తతను పాటిస్తున్నాయి. ఇవి ఉగ్రవాద చొరబాట్లకు వ్యతిరేకంగా సర్జికల్ స్ట్రైక్స్ చేపట్టగలిగే సామర్థ్యం కలిగిన బలగాలు. అదనంగా, బోఫోర్స్, ధనుష్, %ఖ%-9 వజ్ర హోవిట్జర్‌లతో ఫిరంగిదళం, %ు%-90 భీష్మ ట్యాంకులు, స్పైక్, పినాక క్షిపణి వ్యవస్థలతో సరిహద్దు దాడులకు సమర్థవంతమైన కౌంటర్ అటాక్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హెరాన్, స్వదేశీ డ్రోన్‌లతో 24x7 నిఘా కొనసాగుతోంది.భారత వైమానిక దళం (%గుూళీ%) పంజాబ్, జమ్మూ, శ్రీనగర్ వైమానిక స్థావరాల నుంచి %ాజ-30ఎీకు×%, మిరాజ్-2000, రాఫెల్ ఫైటర్ జెట్‌లను ఎప్పుడైనా గాల్లోకి లేపేందుకు సిద్ధంగా ఉంచింది. ఏప్రిల్-మే 2025 వరకు జరిగే "ఆక్రమన్" వ్యాయామం ఉత్తర, పశ్చిమ సరిహద్దుల్లో వైమానిక సంసిద్ధతను పరీక్షిస్తూ శత్రువుపై వ్యూహాత్మక ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోంది. %ూాహెూజూ, %ాజూఔజజు% విమానాలు పాకిస్తాన్ వైమానిక కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. %గూళీ% రాత్రి గస్తీలు, క్విక్ రెస్పాన్స్ మిషన్‌లకు సిద్ధంగా ఉంది.

ఉద్రిక్తతలు భూ, వైమానిక సరిహద్దులపై కేంద్రీకృతమై ఉన్నప్పటికీ, భారత నావికాదళం పశ్చిమ సముద్ర సరిహద్దులో నిఘాను బలోపేతం చేసింది. %ఞ-8×% పోసిడాన్ విమానాలు పాకిస్తాన్ నావికాదళ కదలికలను పర్యవేక్షిస్తున్నాయి. అరేబియా సముద్రంలో క్షిపణి విధ్వంసక నౌకలు, యుద్ధనౌకలు, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి విమాన వాహక నౌకలు మోహరించి సిద్ధంగా ఉన్నాయి. %ాజ-29, పీ-60=% హెలికాప్టర్లు అప్రమత్తంగా ఉన్నాయి. ఇటీవల ఐఎన్ఎస్ సూరత్ నిర్వహించిన క్షిపణి పరీక్ష దీనికి నిదర్శనం. రాఫెల్-%వీ% యుద్ధ విమానాల కొనుగోలుపై ఫ్రాన్స్‌తో ఒప్పందం త్వరలో ఖరారు కానుంది.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (%ఙజూ%) నాయకత్వంలో త్రివిధ దళాలు సమగ్ర వ్యూహంతో కలిసి పనిచేస్తున్నాయి. %ూజ, డీఆర్, ×డీ, డీ=% వంటి ఏజెన్సీలతో సమన్వయం ద్వారా ఖచ్చితమైన నిఘా సమాచారం అందుతోంది. %ఙూ% ఉపగ్రహ చిత్రాలు, నిజ-సమయ నిఘా సామర్థ్యాలను పెంచుతున్నాయి. నావికాదళం, రా, కోస్ట్ గార్డ్ సముద్ర నిఘా సమాచారాన్ని పంచుకుంటున్నాయి. భారత త్రివిధ దళాల సమన్వయ సన్నద్ధత దేశం ఏ సవాలైనా ఎదుర్కొనేందుకు పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేస్తోంది. పాకిస్తాన్ నుంచి ఏదైనా రెచ్చగొట్టే చర్య జరిగితే, భారత ప్రతిస్పందన మునుపటి కంటే వేగవంతమైనది, ఖచ్చితమైనది, ప్రభావవంతమైనదిగా ఉంటుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తీవ్ర ఎండలకు జాగ్రత్తగా వహించాలి



జోగులాంబ గద్వాల జిల్లా ల సత్యమేవ జయతి కేటీ దొడ్డి మండలంబాలల హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో సమ్మర్ రేమిడియల్ చదువుల పంట సెంటర్ ఓపెనింగ్ కొండాపురం గ్రామం బాలల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ గాజుల కృష్ణ రెడ్డి గారు కి పిల్లలు ముందుగా పుష్పాల ద్వారా స్వాగతం పలికారు అనంతరం గాజుల కృష్ణ రెడ్డి గారు మాట్లాడుతూ 6,7,8,9, తరగతి విద్యార్థి విద్యార్థినీలు రేమిడియల్ అవసరం ఉన్న పిల్లలు 69 మంది పిల్లలు ఉన్నారని గుర్తించడం జరిగింది పిల్లలు ఉదయం సమ్మర్ రెమిడియల్ సెంటర్ కి వచ్చి తరగతి వారి సామర్థ్యాలు నేర్చుకొని పై తరగతులకు ఉపయోగపడుతుంది యూత్ రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పిల్లలకు చదువు నేర్పడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు యువతను కూడా బాలల హక్కుల పరిరక్షణ వేదిక ద్వారా అభినందించడం జరిగింది

## అక్రమ నివాసితులపై బిగుస్తున్న ఉచ్చు.. స్లీపర్ సెల్సే ప్రధాన టార్గెట్!



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్తానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు.2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. పుల్వామా 2019 తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడి తర్వాత, కర్ణాటక సర్కార్ అప్రమత్తమైంది. ముఖ్యంగా బెంగళూరులో భద్రతను పటిష్టం చేసుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్తానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ నుండి అక్రమ వలసదారులను, స్లీపర్ సెల్స్‌ను వెతికే పనిలో పడ్డారు కర్ణాటక పోలీసులు.

సార్క్ వీసా మినహాయింపు పథకం (%ూఙాణా%) కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించాలన్న కేంద్రం ఆదేశాలను అనుసరించి, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వారిని గుర్తించి బహిష్కరించడంలో కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలుగా జాగ్రత్త తీసుకుంటుందని కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర స్పష్టం చేశారు. అక్రమ నివాసితులపై ఉచ్చు బిగించడంతోపాటు.. సరైన డాక్యుమెంటేషన్ లేని పాకిస్తాన్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పరమేశ్వర తెలిపారు. "కేంద్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, కర్ణాటకలో, ముఖ్యంగా బెంగళూరులో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, అదుపులోకి తీసుకుని, బహిష్కరణ కోసం వారిని హైకమిషన్‌కు అప్పగిస్తామని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి, కర్ణాటక రాష్ట్ర పోలీసులు లాడ్జీలు, అతిథి గృహాలు, ఇతర స్థావరాల్లో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. స్లీపర్-సెల్ కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం అందిన వెంటనే చర్య తీసుకోవడానికి నగరవ్యాప్తంగా స్థానిక పోలీసు స్టేషన్లలో %ఙజీ×, ×డీ% అధికారులను మోహరించారు.బెంగళూరులో పాకిస్తానీయులు ఉన్నారంటూ ఇటీవలి శాసనసభ సమావేశంలో పరమేశ్వర తెలిపారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 137 మంది అక్రమ వలసదారులను గుర్తించి అరెస్ట్ చేసిందని, వారిలో 25 మంది పాకిస్తానీ జాతీయులు అని వెల్లడించారు. ఇందులో 84మందిని బెంగళూరు నగరంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ నుండి వచ్చి సరియైన పత్రాలు లేని నివాసితులకు బెంగళూరు మహానగరం ప్రాథమిక కేంద్రంగా మారిందన్నారు.2024 చివరలో, ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన ప్రకారం బెంగళూరు శివార్లలోని జిగని పారిశ్రామిక బెల్ట్‌లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో నకిలీ పత్రాలతో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ఒక పాకిస్తానీ జాతీయుడు, మరో ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వారికి నకిలీ పాస్‌పోర్ట్‌లు, గుర్తింపు తారుమారుకి దోహదపడే పెద్ద రహస్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటువంటి స్లీపర్ సెల్స్ నెలలు, సంవత్సరాలు సైలెంట్‌గా ఉంటారని, పెద్ద టాస్క్‌లో భాగం అయ్యేవరకు నగరంలోని సాధారణ జనంతో కలిసిపోతారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నారు. స్లీపర్ సెల్స్‌పై ఫుల్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు.. ఎలాంటి కమ్యూనల్ హింసకు తావు లేకుండా%్% వారి అంతు తేల్చాలనే అన్నది మున్ముందు తేలనుంది.

## భారత్ దెబ్బకు భయపడుతున్న పాక్ ఆర్మీ.. స్పెషల్ ఫ్లైట్‌లో విదేశాలకు పారిపోయిన పాక్ ఆర్మీ చీఫ్ కుటుంబం!

ఉగ్రవాదుల ఏరివేత షురూ అయింది. పహల్గామ్ దాడిలో 26 మంది భారతీయులను బలితీసుకున్న ఉగ్రమూకలు మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. దీంతో భారత భద్రతా దళాలు ఉగ్రరూపం దాల్చాయి. జమ్మూకశ్మీర్‌లో సెర్చ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశాయి. లోకల్ ఉగ్రవాదులను సైతం వేటాడుతున్నారు సైనికులు. భారతదేశం యాక్షన్‌లోకి దిగడంతో పాకిస్తాన్ సైన్యం భయాందోళనకు గురవుతోంది.%ఉగ్రవాదుల ఏరివేత షురూ అయింది. పహల్గామ్ దాడిలో 26 మంది భారతీయులను బలితీసుకున్న ఉగ్రమూకలు మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. దీంతో భారత భద్రతా దళాలు ఉగ్రరూపం దాల్చాయి. జమ్మూకశ్మీర్‌లో సెర్చ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశాయి. లోకల్ ఉగ్రవాదులను సైతం వేటాడుతున్నారు సైనికులు. భారతదేశం యాక్షన్‌లోకి దిగడంతో పాకిస్తాన్ సైన్యం భయాందోళనకు గురవుతోంది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ కుటుంబంతో సహా చాలా మంది ఆర్మీ అధికారులు తమ కుటుంబాలను విదేశాలకు పంపారు. మీడియా వర్గాల సమాచారం ప్రకారం, పాక్ ఆర్మీ అధికారులు తమ కుటుంబాలను ప్రైవేట్ విమానాల ద్వారా బ్రిటన్, అమెరికాలకు పంపించారు.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, ఉగ్రవాదానికి నిలయమైన పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్తంగా డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వంతో ఉన్నాయి. పాకిస్తాన్‌పై చర్య తీసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం పొరుగు దేశంతో సింధు జల ఒప్పందాన్ని నిలిపివేసింది. అట్టారీ సరిహద్దు నుండి రాకపోకలు నిలిపివేసింది. పాకిస్తాన్ పౌరుల వీసాలు రద్దు చేసింది. వారిని 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, భారతదేశం విడిచి వెళ్ళడానికి గడువు ముగిసిన తర్వాత ఏ ఒక్క పాకిస్తానీ వ్యక్తి దేశంలో ఉండకుండా చూసుకోవాలని సూచించారు.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలల

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు. సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కెరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్దతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్సముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మామూలుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్సంగా నిలిచాడు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

## కోటిన్నర జీతం, ఇల్లు, ఇతర సౌకర్యాలు..

# ఈ దీవుల్లో ఉద్యోగం చేస్తారా?



మారుమూల ప్రాంతంలోని హెబ్రిడెస్ దీవుల సముదాయంలో భాగమైన యుఇస్ట్, బెన్‌బెక్యులా దీవుల్లో పనిచేసే డాక్టర్లకు ఈ జీతం ఇస్తామని చెబుతున్నారు. ఈ దీవులకు దగ్గర్లోనే ఉన్న రమ్ అనే మరో దీవిలో తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు చెప్పే టీచర్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఇక్కడ పని చేయడానికి ఆసక్తి చూపించే టీచర్లకు 68 వేల పౌండ్ల జీతం ఇస్తామని చెబుతున్నారు. భారత కరెన్సీలో ఇది 71.47 లక్షల రూపాయలు. స్కాట్లాండ్‌లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నియామకాల సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అధిక వేతనాలను ఆఫర్ చేస్తూ ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. స్థానికులకు సంబంధించినంత వరకు ఇవి ఉద్యోగాల కంటే చాలా ఎక్కువ. స్కాట్లాండ్ దీవుల్లోని ప్రజలతో కలిసి జీవించేందుకు కొత్త వారిని అక్కడకు తీసుకు రావడంతో పాటు వారికి అవసరమైన సేవలను పొందడం కూడా ఇందులో కీలకమైన అంశం. "ఎవరైనా వస్తారేమోనని మేము ఎప్పుడూ ఆశగా ఎదురు చూస్తుంటాం. ఓ వ్యక్తి, అతడి కుటుంబం గురించి కూడా" అని పశ్చిమ దీవుల నేషనల్ హెల్త్ సర్వీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గోర్డన్ జెమీసన్ చెప్పారు. "ఇక్కడకు వచ్చే వారి వృత్తి నిపుణుల జీవిత భాగస్వాములకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మేము ప్రయత్నిస్తున్నాం" అని ఆయన చెప్పారు. "మారుమూల ప్రాంతంలోని ఓ దీవికి వచ్చి, ఇక్కడ ఉన్న ప్రజలతో కలిసి ఉండాలని, ఇక్కడ ఉద్యోగం చేయాలని అందరూ అనుకోరు".

"ముఖ్యంగా ఆరోగ్యరంగంలో నిపుణులకు, ఉద్యోగానికి సంబంధించి యుఇస్ట్, బెన్‌బెక్యులా లాంటి ప్రదేశాలు అంతగా ఇష్టపడరు".

బీచ్ నిండుకోవడంతో ఈ అద్భుత దీవుల్లో పర్యాటకం దెబ్బతింటోంది

బెన్ బెక్యులాకు అవసరమైన వైద్య సేవల దృష్ట్యా, ఈ మారుమూల ప్రాంతాల్లో పని చేసేవారిని ప్రోత్సహించేందుకు నేషనల్ హెల్త్ సర్వీస్ ఇక్కడకు వచ్చే వారికి 40 శాతం అధిక జీతం ఇస్తామని చెబుతోంది. గ్రామీణ వైద్యం విషయంలో అభిరుచి, సాహసం చేయాలని ఆసక్తి ఉన్న వైద్యులు ఇక్కడకు రావాలని ఎన్‌హెచ్ఎస్ ఆహ్వానిస్తోంది. ఇక్కడకు వచ్చిన వైద్యులు ఆరు దీవుల్లోని 4,700 మందికి సేవలు అందించాల్సి ఉంటుంది. జీతంతో పాటు బ్రిటన్‌లోని అందమైన ప్రాంతాల్లో పని చేసే అవకాశం రావడం బోనస్ అని హెల్త్ బోర్డ్ చెబుతోంది. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు తాము ఉన్న ప్రాంతం నుంచి దీవులకు వచ్చేందుకు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. దీంతో పాటు వీరిని "గోల్డెన్ హలో" పేరుతో ఆహ్వానిస్తూ అందుకు 10వేల యూరోలను అందిస్తోంది. "ఈ ఉద్యోగ బాధ్యతలను కోరుకునే వారికి నిర్దిష్ట వ్యక్తిత్వం ఉండాలి. అలాంటి వారికి ప్రోత్సాహకాలు అవసరం" అని గుడ్ మార్నింగ్ స్కాట్లాండ్ కార్యక్రమంలో జెమీసన్ బీబీసీ రేడియోతో చెప్పారు. "అందుకే అలాంటి వారిని సత్కరిస్తున్నాం. ఇది అందరికీ దక్కే గౌరవం కాదు. ఈ మారుమూల ప్రాంతంలో వైద్య సేవలు అందించే అనుభవాన్ని పొందేందుకు ప్రపంచవ్యాప్తంగా కూడా కొంతమంది ఎదురు చూస్తున్నారు" అని తెలిపారు. దీవుల్లో వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్యులు, నర్సుల ఎంపిక విషయంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నామని జెమీసన్ చెప్పారు. అధిక జీతం ఇవ్వడం వల్ల కొంతమంది ఇక్కడ సేవలు అందిస్తూ ఇక్కడే స్థిరపడతారని భావిస్తున్నట్లు చెప్పారు. "ఇక్కడకు వచ్చే వారు సుస్థిరంగా సేవలు అందించడంతో పాటు ఇక్కడి ప్రజలతో కలిసి జీవించాలని అనుకుంటున్నాం" అని ఆయన అన్నారు. రమ్ దీవిలోని కిన్‌లోచ్ అనే ఊరిలో 40 మంది మాత్రమే జీవిస్తున్నారు. రమ్ దీవిలోని ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి వయసు ఐదు నుంచి 11 ఏళ్ల లోపే. ఇక్కడ పని చేసేందుకు వచ్చే హెడ్ టీచర్‌కు 62వేల పౌండ్లు (రూ. 65లక్షలు) ఇస్తామని హైల్యాండ్ కౌన్సిల్ చెబుతోంది. దీంతో పాటు మారుమూల ప్రాంతంలో పని చేస్తున్నందుకు గాను అదనంగా మరో 5,500 పౌండ్లు ఇస్తామని ప్రకటించింది. ఈ ఉద్యోగం చేసేందుకు కొంతమంది ముందుకు వచ్చినట్లు కౌన్సిల్ తెలిపింది. అయితే నియామక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని వివరించింది. ప్రధాన భూభాగం నుంచి 90 నిముషాల పడవ ప్రయాణం చేస్తే రమ్ దీవి వస్తుంది. ఇక్కడ కొన్ని హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల ద్వారా విద్యుదుత్పత్తి జరుగుతోంది. ఈ దీవిలో ఎర్ర జింకల సంఖ్య ఎక్కువ. దీవిలో ఎక్కువ భూమి స్కాటిష్ ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. నాలుగేళ్ల క్రితం కిన్‌లోచ్‌లో నాలుగు ఇళ్లు నిర్మించారు. తాము ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల కొంతమంది యువకులు, వారి కుటుంబాలు దీవులకు వస్తాయని భావిస్తున్నామని, వారికి ఈ దీవులు చాలా సౌకర్యవంతంగా ఉంటాయని రమ్ దీవి కమ్యూనిటీ ట్రస్ట్ చెబుతోంది. అత్యంత అందమైన నగరం.. కానీ, చుట్టూ నాలుగు 15 మంది పిల్లలకు టీచర్ కోసం ప్రకటన ఇచ్చారు అర్డ్‌నమర్చన్ ద్వీపకల్పంలోని కిల్చోన్ ప్రైమరీ స్కూల్‌లో 15 మంది పిల్లలకు చదువు చెప్పేందుకు టీచర్ నియామకానికి 53 వేల పౌండ్లు ఇస్తామని ప్రకటన ఇచ్చిన తర్వాత రమ్ దీవిలో స్కూలు టీచర్ కోసం ప్రకటన ఇచ్చారు. 2022లో షెట్‌ల్యాండ్ దీవికి 16 మైళ్ల దూరంలో ఉన్న మరో దీవిలోని ప్రాథమిక పాఠశాలలో పని చేసేందుకు వచ్చే టీచర్‌కు 62 వేల పౌండ్ల జీతంతో పాటు త్రీ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని ప్రకటించారు. ఈ దీవిలో 28 మంది ఉంటున్నారు.

స్కూల్ ఉన్న ప్రాంతం, ఆ దీవిలో జనాభా, మౌలిక వసతులు లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని టీచర్లను నియమించుకోవడానికి జీతంతో పాటు రకరకాల ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని హైల్యాండ్ కౌన్సిల్ చెబుతోంది. "పర్మనెంట్ పోస్టులకు ఎంపికైన ఉద్యోగుల రీ లొకేషన్ ప్యాకేజీ అందిస్తున్నాం. అందులో అద్దె, ప్రయాణ ఖర్చులు కూడా ఉన్నాయి" అని స్థానిక అధికారులు చెప్పారు.

"దీవులకు అవసరమైన పోస్టుల భర్తీకి శాశ్వత ప్రాతిపదికన అప్లికేషన్లను ఆహ్వానిస్తున్నాం. అలాగే కొత్తగా ఎంపికైన హెడ్ టీచర్లకు సంపూర్ణ నాయకత్వ కార్యక్రమం కింద శిక్షణ ఇచ్చేందుకు కొంత నిధులు కేటాయించాం. ఇతర స్కూళ్లలోని టీచర్లకు కూడా ఇలాంటి శిక్షణ ఇస్తాం" అని కౌన్సిల్ అధికార ప్రతినిధి చెప్పారు.

## ఈ అమ్మాయి ఫొటో భారత ఫొటోగ్రాఫర్‌కు ఎంత పేరు తెచ్చిందంటే....







సుందర్‌బన్స్‌లోని ఫ్రేజర్‌గంజ్‌లో విధ్వంసకర తుపాను తర్వాత నిస్సహాయంగా నిలుచున్న ఒక అమ్మాయి ఫొటోను భారత ఫొటోగ్రాఫర్ సుప్రతిమ్ భట్టాచార్జీ తీశారు. ఈ ఫొటోకు గానూ ఆయన ఈ ఏడాది 'మాంగ్రోవ్ ఫొటోగ్రఫీ అవార్డ్స్' ఓవరాల్ విన్నర్‌గా ఎంపికయ్యారు. మాంగ్రోవ్ యాక్షన్ ప్రాజెక్ట్ నిర్వహించే ఈ పోటీ ద్వారా వన్యప్రాణులు, తీరప్రాంతాలు, మడ అడవుల మధ్య సంబంధాలను, ఈ ప్రత్యేక పర్యావరణ వ్యవస్థను ప్రపంచం ఎదుట ప్రదర్శిస్తారు. 'సింకింగ్ సుందర్‌బన్స్' అని పిలిచే ఈ ఫొటోను పల్లవి అనే అమ్మాయి తన ఇల్లు, టీ దుకాణం ముందు నిలబడి ఉన్నప్పుడు సుప్రతిమ్ తీశారు. తుపాను సమయంలో సముద్రం ఆ రెండింటిని తుడిచి పెట్టేసింది. "ఆ దు:ఖ సమయంలోనూ ఆమె దృఢత్వాన్ని, ఆమె ముఖంలోని ప్రశాంత స్వభావాన్ని గమనించాను" అని భట్టాచార్జీ అన్నారు.

బంగాళాఖాతంలో ఉన్న సుందర్‌బన్స్ ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులు. "ఈ చిత్రం వెయ్యి ప్రశ్నల్ని లేవనెత్తుతుంది. వాతావరణ మార్పులు, తీరప్రాంత ప్రజలు అనుభవిస్తున్న పెరుగుతున్న సముద్ర మట్టాల ప్రభావాన్ని ఆమె ముఖం ప్రతిబింబిస్తుంది" అని ఈ పోటీకి న్యాయమూర్తిగా వ్యవహరించిన ధ్రుతిమాన్ ముఖర్జీ అన్నారు. వాతావరణ మార్పులను అడ్డుకోవడంలో మడ అడవులు ముఖ్యపాత్రను పోషిస్తాయి. ఒక ఎకరం (4,000 చదరపు మీటర్లు) మడ అడవులు, దాదాపు అమెజాన్ రెయిన్ ఫారెస్ట్‌లోని ఎకరం అడవి గ్రహించినంతగా కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయి. తీరప్రాంతాలు కోతకు గురికాకుండా కాపాడతాయి. న్యాయమూర్తులలో మరొకరైన మోర్గాన్ హీమ్, "భాషతో సంబంధం లేకుండా కొన్ని కథలను వినడానికి, అనుభూతి చెందడానికి ఫొటోగ్రఫీ సహాయపడుతుంది" అని అన్నారు. ఫొటోగ్రాఫర్ల వివరాలతో పాటు ఏడు విభాగాలలో గెలుపొందిన ఫొటోల వివరాలు ఇక్కడ చూద్దాం. ఇండోనేసియాలోని బాలిలో డెన్‌పసర్ పట్టణం ఉంటుంది. దీనికి సమీపంలోని కెడోంగనన్ గ్రామంలో పురుషులు, మహిళలు, పిల్లలు చీరకట్టు, సంప్రదాయ తలపాగా ధరించి మడ అడవుల నుంచి మట్టిని సేకరిస్తారు. మెబుగ్ బుగన్ అనే శుద్ధీకరణ ఆచారంలో భాగంగా వాళ్లు తమను తాము మట్టితో కప్పుకుని, భూమి సుసంపన్నం కావాలని ప్రార్థిస్తారు. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో విస్తరించిన సుందర్‌బన్స్ ద్వీపసమూహం అటవీ వనరులకు ప్రసిద్ధి చెందింది. విపరీతమైన అటవీ నిర్మూలన, తుపానులు కలిసి ఇక్కడ తీవ్ర ఆహార, నీటి కొరతను సృష్టించాయి. వ్యవసాయ ఉత్పాదకత, భూసారం తగ్గిపోయి, స్థానికులను వాతావరణ శరణార్థులుగా మార్చాయి. మడ అడవుల గుండా ప్రవహించే ఈ నీటి ప్రవాహ చిత్రం మనల్ని ఆలోచింపజేస్తుంది. ఒకదానితో ఒకటి పెనవేసుకుపోయిన చెట్ల వేర్ల కారణంగా పుట్టుకొచ్చి వృక్షాలు, ప్రవహించే నీటికి అంచులా శోభనిస్తాయి. అండమాన్ దీవుల ద్వీప సమూహంలోని నీల్ ద్వీప (షహీద్ ద్వీప్) తీరంలో, ఆటుపోట్లు తీరానికి దూరంగా ఉన్న పదునైన రాళ్లను బహిర్గతం చేస్తాయి. 'మడ్-రింగ్ ఫీడింగ్' అనేది బాటిల్‌నోస్ డాల్ఫిన్‌లు ప్రవర్తించే ప్రత్యేక విధానం. డాల్ఫిన్లకు చేపలు ఎక్కడికి దూకబోతున్నాయో తెలుసుకునే అద్భుతమైన సామర్థ్యం ఉంటుంది. ఒకవేళ చేపలు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే, డాల్ఫిన్లు గాల్లోనే వాటిని పట్టేసుకుంటాయి. మార్క్ ఆ దృశ్యాన్ని అద్భుతంగా తన కెమెరాలో బంధించారు. ఫొటోగ్రాఫర్ జేవియర్ ఒరోజ్కో, మెక్సికోలోని బాండెరాస్ బేలోని బుసెరియాస్‌లోని ఎల్ కోరా మొసళ్ల అభయారణ్యంలో ఒక మొసలిని ముఖాముఖి ఎదుర్కొన్నారు. క చిన్న సరస్సు పక్కన ఉన్న ఆ మొసళ్ల అభయారణ్యాన్ని ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తోంది. కానీ, దీని చుట్టుపక్కల ప్రాంతమంతా షాపింగ్ సెంటర్లు, హొటళ్లు, కాండోలు వచ్చేశాయి. జేవియర్ తీసిన క్లోజప్ షాట్, ఆ మొసలి మన కళ్ల ముందే ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. బంగాళాఖాతంలో ఉష్ణమండల తుపానులు, సముద్ర మట్టాల పెరుగుదలతో, పశ్చిమ బెంగాల్‌లోని సుందర్‌బన్స్‌లో ఎత్తైన అలల కారణంగా నది కట్టలు తెగిపోతున్నాయి. దీంతో ఇళ్లు, పొలాలు ముంపుకు గురవుతున్నాయి, సముద్రపు నీటి వల్ల మత్స్య సంపద నాశనమై ప్రజలు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫొటోలో వరదలో తన ఇంట్లోని వస్తువులన్నీ కోల్పోయిన గ్రామస్తుడు కనిపిస్తాడు. పీతల పునరుత్పత్తిలో మగ గుర్రపుడెక్క పీత, ఆడ పీత వెనుక భాగాన్ని గట్టిగా పట్టుకుంటుంది. అవి పెరుగుతున్న ఆటుపోట్లతో కదులుతాయి, గుడ్లు పెట్టడానికి అనువైన ప్రదేశం కోసం వెతుకుతాయి. కానీ, కొన్నిసార్లు అవి మడ అడవులకు చేరుకోగానే వలల్లో చిక్కుకుపోతాయి. వాటిని సకాలంలో రక్షించకపోతే చనిపోతాయి. హాంకాంగ్, ఆసియా అంతటా ఇలా వదిలేసిన వలలు ఒడ్డుకు లేదా మడ అడవుల్లోకి కొట్టుకుపోతే, అనేక సముద్ర జీవులు వీటిలో చిక్కుకుపోతున్నాయి. వాంగ్ తీసిన ఫొటో అలాంటి సముద్ర జీవాలు ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని కళ్లకు కట్టింది. ఒక తాబేలు రాత్రిపూట మడ అడవుల అడుగు భాగంలో చక్కగా తిరుగుతోంది. ఆటుపోట్లు ఎక్కువగా ఉన్న సమయంలో, నీళ్లు వేర్లను చుట్టుముడతాయి. అప్పుడు భద్రతను కోరుకునే సముద్ర జీవులకు ఆ స్థలం స్వర్గధామంగా మారుతుంది. క్లైమెంట్ తీసిన ఫొటో నీళ్ల అడుగున ఉన్న మడ అడవుల సౌందర్యాన్ని మరోసారి ప్రపంచానికి చూపించింది. మడ అడవులు సహజమైన ఫిల్టర్‌గా పనిచేస్తాయి. ఇవి సముద్రంలో

## ఇస్లామిక్ స్టేట్: ఈ పదేళ్లలో

# ప్రమాదకర ఐఎస్ చేసిందేంటి?



ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) గ్రూప్ తన ఖలీఫా రాజ్యాన్ని ప్రకటించి సరిగ్గా పదేళ్లు అయింది. ఆ తర్వాత కొద్దిరోజులకు మోసుల్‌లోని నూరి మసీదు నుంచి ఆ గ్రూప్ వ్యవస్థాపకులు అబూ బకర్ అల్ - బాగ్దాదీ బయటి ప్రపంచానికి ఐఎస్ గురించి ప్రకటన చేశారు. దీనిని అరబిక్‌లో ఐసిస్ లేదా దాయిష్ అని కూడా పిలుస్తారు. ఈ గ్రూప్ సిరియా, ఇరాక్‌లలో భారీ భూభాగాలను స్వాధీనం చేసుకుంది. అక్కడ షరియాను(ఇస్లామిక్ చట్టం) తీవ్రంగా అమలు చేస్తూ, క్రూరమైన శిక్షలు విధిస్తూ, హత్యలు చేస్తూ, ఆ వీడియోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. ఆ తర్వాతి ఐదేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వేలాది మంది జిహాదిస్టులను ఆకర్షిస్తూ, ఆదర్శవంతమైన ఇస్లామిక్ కాలిఫేట్(ఖలీఫా రాజ్యం)ను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసింది. అసలు వాస్తవమేంటంటే, విపరీతమైన హింసతో ఆధిపత్యం: టౌన్ స్క్వేర్ రెయిలింగ్‌లపై తెగిపడిన తలలు, పెట్రోలింగ్ పేరుతో మొరాలిటీ పోలీసుల నిరంతర వేధింపులు, అమెరికా, దాని మిత్రపక్షాల కూటమి బాంబు దాడులు. సుమారు 70 దేశాల కంటే ఎక్కువ దేశాలున్న ఈ కూటమి ఎట్టకేలకు 2019లో తూర్పు సిరియాలోని బఘుజ్‌లో తన చివరి స్థావరం నుంచి ఐఎస్‌ని తరిమికొట్టింది. భౌతికంగా కాలిఫేట్ లేకపోయినా, ఆ భావజాలం మాత్రం అలాగే ఉంది.

"ప్రస్తుతం ఐఎస్ తగ్గిందని, కానీ అంతరించిపోలేదు"అని లండన్‌లోని వైట్‌హాల్(ప్రభుత్వ కార్యాలయాల సమూహం) సీనియర్ అధికారి ఒకరు వివరించారు. ఆ గ్రూప్ కీలక నాయకత్వం సిరియాలో ఉంది, కానీ అనేక ఖండాలకు ఐఎస్ తన ఫ్రాంచైజీలను విస్తరించింది.

ఐఎస్ పేరుతో జరుగుతున్న దాడుల్లో ఎక్కువ భాగం ఇప్పుడు ఆఫ్రికాలోని సహారా ఎడారి ప్రాంతానికి సమీపంలో జరుగుతున్నాయి. యూరప్, మిడిల్ ఈస్ట్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న దాని అత్యంత ప్రమాదకర శాఖను ఐఎస్-ఖొరాసన్ ప్రావిన్స్(ఐఎస్‌కేపీ)గా పిలుస్తున్నారు. ఇటీవల మాస్కోతో పాటు ఇరాన్‌లోని కెర్మాన్‌లో భారీగా ప్రాణనష్టం జరిగిన దాడులు ఐఎస్ ఖొరాసన్ ప్రావిన్స్ పనిగా ఆరోపిస్తున్నారు. ఐఎస్ - ఖొరాసన్ ప్రావిన్స్, లేదా ఐఎస్‌కేపీ అఫ్గానిస్తాన్, వాయువ్య పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తోంది. అక్కడ అఫ్గానిస్తాన్‌లో అధికారంలో ఉన్న తాలిబాన్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తోంది. తాలిబాన్లు షరియాను తీవ్రంగా అమలు చేయడం, సరైన విద్య అందకుండా, ఉద్యోగాలు చేయకుండా మహిళలను నిషేధం విధించడం, రాళ్లతో కొట్టి చంపడం వంటి శిక్షలను తిరిగి అమలు చేయడం వంటివి కాస్త వింతగా అనిపించవచ్చు. ఇప్పటికీ తాలిబాన్, ఐఎస్ ప్రత్యర్థులుగానే ఉన్నాయి. దాదాపు 20 ఏళ్లపాటు తిరుగుబాటుదారులుగా చెప్పుకున్న తాలిబాన్లు, ఇప్పుడు తమకు తాము వేటగాళ్ల నుంచి కాపలాదారులుగా చెప్పుకుంటున్నారు.

సిరియా, ఇరాక్‌లో భౌతిక స్థావరం ఉన్నప్పుడు తుర్కియేకి సులభంగా చేరుకుని, అక్కడి నుంచి బస్సులో బోర్డర్‌కి, ఆ తర్వాత సిరియాలోకి అక్రమంగా తీసుకురాగలిగిన వారిని తమ గ్రూపులో రిక్రూట్ చేసుకునేలా ఐఎస్ ఆకర్షించేది.

ఇలా రిక్రూట్ అయిన వారిలో సైనిక అనుభవం లేదా సిరియాను ముక్కలు చేస్తున్న అంతర్యుద్ధం గురించి అంతగా అవగాహన లేనివారే ఎక్కువ. అలాంటి వారిలో చాలా మందికి చిన్నచిన్న నేరాలు, డ్రగ్స్ సరఫరా వంటి నేపథ్యం ఉంది. వీరిలో పశ్చిమ లండన్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఉన్నారు. వారిని బందీలు ది బీటిల్స్ అని పిలిచేవారు. వీరు పాశ్చాత్య సహాయక సిబ్బందికి, జర్నలిస్టులకు కాపలాగా ఉండడం, వారిని హింసించడం వంటివి చేసేవారు. ప్రస్తుతం వారిలో ఒకరు చనిపోగా, మిగిలిన వారు జైల్లో ఉన్నారు. వారిలో ఇద్దరు అమెరికాలోని సూపర్‌మ్యాక్స్ జైల్లో జీవితఖైదు అనుభవిస్తున్నారు. అయితే, ఐఎస్ ఇప్పటికీ ఆన్‌లైన్ మీడియా ద్వారా దాడులను ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం ఐఎస్ చెబుతున్న రెండు ప్రధాన కారణాలు: గాజాపై ఇజ్రాయెల్ 9 నెలల సుదీర్ఘ దాడికి ప్రతీకారం, రెండోది ఉత్తర సిరియాలో భయంకరమైన, ఘోరమైన క్యాంపుల్లో ఐఎస్ మహిళలు, పిల్లలను నిర్బంధించడం.

అల్ ఖైదా మాదిరిగానే ఐఎస్ కూడా అంతరించిపోలేదు. శాంతిభద్రతలు దెబ్బతినడం, పాలన గాడితప్పడం, నిరాశ నిస్పృహలు ఉన్నచోట ఐఎస్ వృద్ధి చెందుతోంది. ఆఫ్రికాలో, ప్రధానంగా మూడు చోట్ల ఐఎస్‌కు భారీగా అవకాశాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో సాహెల్ బెల్టులోని మాలి, నైగర్, బురినా ఫాసో దేశాల్లో సైనిక తిరుగుబాట్లు జరిగాయి. ఇది అస్థిరతకు దారితీసింది. జిహాదీ ముప్పును అరికట్టేందుకు స్థానిక ప్రభుత్వాలకు ఫ్రెంచ్, అమెరికన్, యూరోపియన్ దళాలు సాయం అందిస్తున్నప్పటికీ ప్రతిసారీ విజయవంతం కాలేవు. భారీ సంఖ్యలో రష్యన్ కిరాయి సైనికులను తరిమివేయడం లేదా వారి స్థానంలో మరొకరు రావడం వంటివి జరుగుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాలో ఐఎస్‌కు ఐదు శాఖలు ఉన్నాయి. వాటిని పశ్చిమ ఆఫ్రికా, లేక్ చాడ్ ఏరియా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉత్తర మొజాంబిక్‌లో విస్తరించి ఉన్న విలయాత్ (ప్రావిన్సులు)గా చెబుతున్నారు. ఇక్కడ కూడా, అల్ ఖైదాతో ప్రత్యక్ష పోటీతో పాటు తరచూ ఘర్షణ వాతారణం ఉంది. తన కార్యకలాపాలతో పాటు తన ఆధీనంలో ప్రాంతాలను కూడా విస్తరించుకుంటున్నట్లు ఐఎస్ గొప్పలు చెబుతోంది. అయితే, మారుమూల ప్రాంత గ్రామాల్లో ఆకస్మిక, భీకర దాడులతో ఎంతోమంది సైనికులు, గ్రామస్తులను బలితీసుకుంటూ అక్కడ ఎదురీదుతున్న ప్రభుత్వాల కంటే చురుగ్గా కనిపిస్తోంది. పదేళ్ల కిందట సిరియా కేంద్రంగా ఉన్న జిహాదిస్టులను భౌగోళికంగా ఆఫ్రికా అంతగా ఆకర్షించలేదు. తుర్కియే - సిరియన్ బోర్డర్‌కు లేదా అంతకుముందు వాయువ్య పాకిస్తాన్‌లోని గిరిజన ప్రాంతాలకు గుంపులుగా వాలంటీర్లు తరలివచ్చే పరిస్థితులు అక్కడ లేవు. కానీ, ఐఎస్ ఫ్రాంచైజీకి ఇప్పటికీ చాలా మంది రిక్రూట్‌లు ఉన్నారు. వారిలో ఎక్కువగా దాదాపు ఎక్కడా ఎలాంటి అవకాశాలు దొరకని స్థానిక యువకులు, పురుషులు ఉన్నారు. ఆఫ్రికాలో స్థానికంగా జరుగుతున్న అత్యంత హింసాత్మక ఘర్షణలు యూరప్‌కు వేల మైళ్ల దూరంలో జరుగుతుండొచ్చు. కానీ, జిహాదీ ముప్పు పెరుగుతుండడం వలసదారులను యూరప్‌లో సురక్షిత జీవనం కోరుకునేలా చేస్తోంది.

2015లో పారిస్‌లోని బాటాక్లాన్ కాన్సర్ట్ హాల్ ఘటనలో 130 మంది మరణించిన ఘోరమైన దాడిని యూరప్‌లో ఐఎస్ చేయగలిగింది.

ఆ దాడికి పాల్పడిన హంతకులు సిరియాలో శిక్షణ పొంది, పలు దేశాల సరిహద్దులను దాటి ఇక్కడికి వచ్చారు. పర్వతాల పైనుంచి కలాష్నికోవ్స్ వంటి శక్తివంతమైన ఆటోమేటిక్ ఆయుధాలను వాడడంలోనూ వారు సిద్ధహస్తులు. ఈ దాడితో పాటు యూరప్‌లోని ఇతర నగరాల్లో జరిగిన అనేక దాడుల తర్వాత పోలీసు బలగాలు, భద్రతా సంస్థల నిఘా మరింత పెరిగింది. పక్కాప్లాన్ ప్రకారం, 2005 నాటి బాంబుదాడులు, 2015 బాటాక్లాన్ వంటి దాడులు చేయడం ఐఎస్ లేదా అల్ ఖైదాకు కష్టతరమైనప్పటికీ, అసాధ్యం కాదని ఇప్పుడు యూకే అధికారులు భావిస్తున్నారు.

దానికి బదులుగా, ఇప్పుడు ఒంటరిగా దాడులు చేసే వారి గురించి ఆందోళన వ్యక్తమవుతోంది. తమకు తాముగా తీవ్రవాదం వైపు మళ్లిన వారు, ఆన్‌లైన్‌లో జిహాదిస్ట్ ప్రచారానికి ప్రభావితమై తీవ్రవాదులుగా మారుతున్న సామాజికవేత్తల గురించి ఆందోళన చెందుతున్నారు. యూకేలో తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన

### శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా : శ్రీ చైతన్య ఎడ్యుకేషన్ ఇన్స్ ట్యూట్ వెస్ట్ జోన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోఇటీవల విడుదల అయిన జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల అయిన సందర్బంగా ఆల్ ఇండియా లెవెల్స్ మొదటి ర్యాంక్, ఓపెన్ క్యాటగిరి లో 100 లోపు 10 ర్యాంకులు, 500 లోపు 31 ర్యాంకులు సాధించిన సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా శ్రీ చైతన్య కళాశాల ఏ, జి, ఎం, తాటి రాంబాబు,డీన్ బాలకృష్ణ, వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా శ్రీ చైతన్య కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పడం జరుగుతుందని,ఇంటర్ మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు,విద్యార్థి విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన లో భాగంగా ఈ రోజు వికారాబాద్ లో ర్యాలీ నిర్వహించి, పలువురికి స్వీట్స్ పంపిణీ చేసి,ప్రభుత్వ దవాఖాన లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ ప్రాంతం నుండి ఎంతో మంది విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏరియా ఇంచార్జ్ అశోక్, ఎండి గౌస్ ప్రిన్సిపాల్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్,శ్రీధర్,పి ఆర్ ఓ సంతోష్ , నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎడిటోరియల్

# వివాదాస్పదమవుతున్న గవర్నర్ వ్యవస్థ

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేతలూ వర్సెస్ రాజ్యాంగాధినేతల మధ్య ఘర్షణ వాతావరణం రోజురోజుకు చర్చనీయాంశం అవుతోంది. రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ గవర్నమెంట్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్రాల్లో విభిన్న ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఘర్షణ అనివార్యమవుతోంది. అధికారాల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి జరుగుతూనే ఉంది. తరుచూ ఏవో ఒక ప్రకంపనలు చెలరేగుతూనే ఉన్నాయి. కేరళ, తమిళనాడు ఇలా ఒక్కోరాష్ట్రంలో గవర్నర్ వ్యవస్థ వివాదం అవడంతో దేశవ్యాప్తంగా చర్చనడుస్తోంది.

రాష్ట్రాలలో గవర్నర్లు, నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీతో సహా కేంద్ర భూభాగాల్లో లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. గవర్నర్ నామమాత్రపు అధిపతిగా వ్యవహరిస్తారు, అయితే నిజమైన అధికారం రాష్ట్రాలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి మంత్రి మండలిపై, కేంద్ర పాలిత ప్రాంతాల్లో లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్ వద్ద ఉంటుంది.ఢిల్లీ, పుదుచ్చేరి మినహా గవర్నర్ ఒక ముఖ్యమంత్రి నేతత్వంలోని మంత్రుల మండలితో అధికారాన్ని పంచుకుంటారు. ఆర్టికల్ 153 ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఓ గవర్నర్ అవసరం. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఐదేళ్ల కాలానికి భారత రాష్ట్రపతి నియమిస్తారు. ఆర్టికల్ 154 ప్రకారం రాష్ట్ర గవర్నర్‌కి కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. పరోక్షంగా అధికారుల ద్వారా పరిపాలన చేయవచ్చునేది దీనర్థం. అయితే గవర్నర్ వ్యవస్థ అనేది స్వాతంత్ర్యానికి పూర్వం అంటే బ్రిటీష్ పాలన నుండే ఉన్నది.అప్పట్లో వైశ్రాయ్ కీలకమైన పదవి. గవర్నర్ కేవలం కార్యనిర్వాహక అధిపతి. బ్రిటీష్ చట్టాలకు అనుగుణంగా నాడు ఏర్పడిన ఈ వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గవర్నర్ వ్యవస్థ వారధిలా ఉండాలనే ఉద్దేశంతో దీనిని కొనసాగిస్తున్నారు. కానీ ఇదే గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకుని కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఓ బిల్లును ఆమోదించినప్పుడు స్పష్టత కోరే అధికారం గవర్నర్‌కు ఉంది. అయినా ఆ బిల్లును అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. దేశంలో గవర్నర్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వివాదాలు కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో గతంలో ఇలాంటి వివాదాలు తారాస్థాయికి వెళ్లాయి. మొన్నటిదాకా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వర్సెస్ అక్కడి గవర్నర్ మధ్య వివాదం గతంలో నిత్యకత్యంలా మారింది. అసలు గవర్నర్ పదవి అనేది ఫెడరల్ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించాల్సిన బాధ్యతాయుతమైన స్థానం. అయితే ఇక్కడ బాధాకరమైన విషయమేమంటే రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు, కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న గవర్నర్లు ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడం వంటి ఆరోపణలు ఎదురవుతున్నాయి.ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయంగా మిగిలింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి వ్యవహారంపై ఇచ్చిన తీర్పులో, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ తిరస్కరించినా, మళ్లీ అవే బిల్లులు తిరిగి రెండోసారి ఆమోదించి పంపినప్పుడు వాటిని రాష్ట్రపతికి పంపకుండా తన వద్దే ఉంచుకోవడాన్ని కోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా ఉందని, గవర్నర్ తన పదవి ద్వారా స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని హెచ్చరించింది. అలాగే బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయకూడదని, మూడు నెలల వ్యవధిలోనే నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది.అలాగే వైస్ ఛాన్సలర్లు, ఇతర విద్యా వ్యవస్థ సంబంధిత నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై జాప్యం చేయకూడదన్న సూచన కూడా ఈ తీర్పులో ఉంది.అయితే ఇది కేవలం తమిళనాడు గవర్నర్ విషయంలోనే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఈ తీర్పు మార్గదర్శకంగా నిలుస్తుందనేది న్యాయనిపుణుల అభిప్రాయం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల్లో స్పష్టత తీసుకురావడంతో పాటు, ఫెడరల్ వ్యవస్థను మరింత బలపరిచే దిశగా ఉన్నది. కాబట్టి ఇప్పటికైనా గవర్నర్ వ్యవహారశైలి మారకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దిగజారే ప్రమాదం ఉంది. గవర్నర్ ఒక స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా, రాజ్యాంగ ప్రమాణాలను గౌరవించే వ్యక్తిగా ఉండాలన్నది ఈ తీర్పు ద్వారా వెల్లడైన సందేశం.ఈ గవర్నర్ల వివాదమనేది మన తెలుగు నేలను కూడా గతంలో ఆవహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఎపి, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటి వరకు పనిచేసిన గవర్నర్లలో అత్యంత వివాదాస్పదుడు రామ్‌లాల్.1984లో ఎన్‌టి రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసి నాదెండ్ల భాస్కరరావును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనుమతించిన గవర్నర్‌గా ఆయన చరిత్రలో నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ సారథ్యంలో ఇందిరా గాంధీ అయినా, నేడు బిజెపి సారథ్యంలో నరేంద్ర మోడీ అయినా కేంద్రంలో ప్రభుత్వం మారిన ప్రతీసారి రాష్ట్రాల్లో తమ ఇష్టానుసారంగా గవర్నర్లను మార్చే చర్యల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ వ్యవస్థే ఇబ్బందికరంగా మారింది. దాని పర్యవసానంగానే నేడు గవర్నర్లు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

# పాక్ జీవనాడులు తెగినట్టే




జమ్ముూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి చిమ్మిన రక్తపుటేరులకు ప్రతీకారంగా పాకిస్థాన్ జీవనాడులపై భారత్ తేరుకోలేని దెబ్బకొట్టింది. అదే సింధూ జలాల ఒప్పందాన్ని (ఇండస్ వాటర్ ట్రీటీ) సస్పెండ్ చేయడం. గతంలో పాక్‌తో 1965, 1971, కార్గిల్ యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగిన ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా నదుల జలాల సరఫరాలో పాకిస్థాన్‌కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఒప్పందం రద్దు కాకుండా భారత్ సహనం వహించింది.కానీ ఈసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రతోడేళ్ల ఘాతుకానికి అభమూశుభమూ తెలియని పర్యాటకుల నెత్తుడిమడుగులో నేల కూలడం భారత్‌కు సహనం నశించి రక్తం మరిగి ఈ ప్రతీకార చర్య తీసుకుంది. ప్రపంచంలోనే అతి తక్కువ నీటివనరులున్న దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. ఈ దేశానికి సింధు నదీజలాలే ప్రధాన నీటివనరు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ దేశంలో ఈ నదీ జలాలను కేవలం పంజాబ్ మాత్రమే వినియోగించుకుంటోంది. బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా, సింధ్ ప్రాంతాలు అతి తక్కువ నీటి వనరులు కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. భారత్ నుంచి ఆ దేశానికి ప్రవహించే ఈ నదీ జలాల విషయంలో మన కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంటే పాకిస్థాన్ ఎడారిగా మారడం ఖాయం.టిబెట్ నుంచి ప్రవహించే ఈ సింధు నదిపై భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, చైనా దేశాల మధ్య వివాదం ఉంది. 1947లో భారత్, పాక్ విడిపోయినప్పటికీ, వివాదం తగ్గలేదు. దీంతో పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి 1948లోనే పాకిస్థాన్‌కు భారత్ నీటి సరఫరా నిలిపివేసింది. దీంతో పాక్ విజ్ఞప్తి మేరకు ఐక్యరాజ్యసమితి చొరవతో ప్రపంచ బ్యాంకు 1954లో ఈ నదీజలాల ఒప్పందాన్ని కుదిర్చింది. అయితే సింధూనదీ జలాలపై 1960 సెప్టెంబర్ 19లో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మధ్య ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో చారిత్రక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధూ ఉపనదుల్లో భారత్‌కు తూర్పు వైపుగా ప్రవహించే నదులు బియాస్, రావి, సట్లెజ్‌లపై నియంత్రణ ఉంటుంది. అలాగే సింధు ఉపనదుల్లో పశ్చిమదిశగా ప్రవహించే సింధు, చీనాబ్, జీలం నదులపై పాకిస్థాన్‌కు నియంత్రణ ఉంటుంది.

ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవలసి ఉంటుంది. జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. ఒప్పందం ప్రకారం పశ్చిమ వైపు నదులనుంచి స్వదేశీ అవసరాల కోసం నీటిని వినియోగించుకునే హక్కు భారత్‌కు ఉంది. అయితే నిల్వచేసే సామర్థం లేకపోవడంతో చట్ట ప్రకారం తన నీటి వాటాను భారత్ వినియోగించుకోలేకపోతోంది. 3.6 మిలియన్ ఎకరాల అడుగుల వరకు భారత్ నీటి నిల్వ సామర్థం ఉంచుకోవచ్చు. అలాగే 20,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నా కేవలం 3482 మెగావాట్ల విద్యుత్‌నే భారత్ ఉత్పత్తి చేయగలుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం వల్ల భారత్ కన్నా పాకిస్థాన్‌కే ఎక్కువ ప్రయోజనం కలిగిందనే వాదన వచ్చింది. 2016 ఉరీ ఉగ్రదాడి తరువాత భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 'రక్తం నీరు కలిసి ప్రవహించలేవు' అని తీవ్ర ఆందోళనతో భావోద్వేగం చెందడం గమనార్హం. ఒప్పందం కుదుర్చుకున్న నాటికి, ఇప్పటికి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, అందువల్ల అప్పటి ఒప్పందాన్ని పునస్సమీక్షించాలని భారత్ పట్టుబడుతోంది.ఈ మేరకు నోటీసులు జారీ చేసినా పాక్ నుంచి ఎలాంటి స్పందనలు రావడం లేదు. ఇప్పుడు ఒప్పందం నిలిపివేతకు భారత్ నిర్ణయించడం పాకిస్థాన్‌కు రానురాను తీవ్ర కష్టనష్టాలు తప్పవు. ఇకపై కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చినట్టు నిర్ణయాలు తీసుకోవచ్చు. జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాలను పాకిస్థాన్‌కు స్వేచ్ఛగా ప్రవహించకుండా డ్యామ్‌లు నిర్మించుకునే వీలుంటుంది. కశ్మీర్ లోయలో జీలం నది వరదలు రాకుండా నిర్మాణాలు చేపట్టేలా స్వేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చు. అప్పుడు పాకిస్థాన్‌కు కష్టాలు మరింత పెరుగుతాయి. పాకిస్థాన్‌లో 23.7 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ నదుల జలాలే ఆధారం. కరాచీ, లాహోర్, ముల్తాన్ నగరాలు ఈ నదుల నీటిపైనే మనుగడ సాగిస్తున్నాయి. ఒప్పందం ప్రకారం ఈ నదుల జలాల నుంచి 80% పాక్ వ్యవసాయానికి వినియోగిస్తోంది. దాదాపు 16 లక్షల హెక్టార్లు సాగవుతున్నాయి.ఏటా 154.3 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఎఎఫ్) సాగునీరు సిందూ బేసిన్ నుంచే లభిస్తోంది. ఆహార భద్రతకు ఇదెంతో కీలకం. జీలమ్ నదిపై నిర్మించిన మంగల డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు ఏటా 8 శాతం విద్యుత్ ఉత్పత్తి లభిస్తోంది. సింధూ నదిపై నిర్మించిన తర్బేల డ్యామ్ నుంచి 16% విద్యుత్ లభిస్తోంది. ఇప్పుడు ఒప్పందం ఆగిపోతే 24% జలవిద్యుత్‌పై వ్యతిరేక ప్రభావం పడుతుంది. ఒప్పందం ప్రకారం లభించిన నీటిని నిల్వచేసుకునే సామర్థం పాకిస్థాన్‌కు లేకపోవడంతో మంగలా, తర్బేలా డ్యామ్‌లు కేవలం 14.4 ఎమ్ఎఫ్ నీటిని మాత్రమే నిల్వచేసుకోగలుగుతున్నాయి. పాకిస్థాన్ జిడిపిలో 25% ఈ నదుల నుంచే లభిస్తోంది. గోధుమ, వరి, చెరకు, పత్తి తదితర ముఖ్యమైన పంటలకు ఈ జిడిపి మద్దతు లభిస్తోంది. భారత్ నిర్ణయం వల్ల పాకిస్థాన్‌లో ఆహార ఉత్పత్తి దెబ్బతింటుంది. కొన్ని లక్షల మందికి ఆహారభద్రత లేకుండా పోతుం ది. నగరాలకు తాగు నీటి సరఫరా లోపించి ప్రజల్లో అలజడి ఏర్పడుతుంది. విద్యుత్ ఉత్పత్తి దెబ్బతిని గృహాలకు, పరిశ్రమలకు తగినంత విద్యుత్ సరఫరా కాకపోవచ్చు. ప్రజలు చేసిన అప్పులు తీర్చలేక, నిరుద్యోగం పెరిగి, గ్రామీణ ప్రాంతాలనుంచి వలసలు ఎక్కువయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

# ట్రంప్ వెనుకడుగు సూచనలు



జమ్ముూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి చిమ్మిన రక్తపుటేరులకు ప్రతీకారంగా పాకిస్థాన్ జీవనాడులపై భారత్ తేరుకోలేని దెబ్బకొట్టింది. అదే సింధూ జలాల ఒప్పందాన్ని (ఇండస్ వాటర్ ట్రీటీ) సస్పెండ్ చేయడం. గతంలో పాక్‌తో 1965, 1971, కార్గిల్ యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగిన ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా నదుల జలాల సరఫరాలో పాకిస్థాన్‌కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఒప్పందం రద్దు కాకుండా భారత్ సహనం వహించింది.కానీ ఈసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రతోడేళ్ల ఘాతుకానికి అభమూశుభమూ తెలియని పర్యాటకుల నెత్తుడిమడుగులో నేల కూలడం భారత్‌కు సహనం నశించి రక్తం మరిగి ఈ ప్రతీకార చర్య తీసుకుంది. ప్రపంచంలోనే అతి తక్కువ నీటివనరులున్న దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. ఈ దేశానికి సింధు నదీజలాలే ప్రధాన నీటివనరు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ దేశంలో ఈ నదీ జలాలను కేవలం పంజాబ్ మాత్రమే వినియోగించుకుంటోంది.

బలూచిస్థాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా, సింధ్ ప్రాంతాలు అతి తక్కువ నీటి వనరులు కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. భారత్ నుంచి ఆ దేశానికి ప్రవహించే ఈ నదీ జలాల విషయంలో మన కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంటే పాకిస్థాన్ ఎడారిగా మారడం ఖాయం.టిబెట్ నుంచి ప్రవహించే ఈ సింధు నదిపై భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, చైనా దేశాల మధ్య వివాదం ఉంది. 1947లో భారత్, పాక్ విడిపోయినప్పటికీ, వివాదం తగ్గలేదు. దీంతో పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి 1948లోనే పాకిస్థాన్‌కు భారత్ నీటి సరఫరా నిలిపివేసింది. దీంతో పాక్ విజ్ఞప్తి మేరకు ఐక్యరాజ్యసమితి చొరవతో ప్రపంచ బ్యాంకు 1954లో ఈ నదీజలాల ఒప్పందాన్ని కుదిర్చింది. అయితే సింధూనదీ జలాలపై 1960 సెప్టెంబర్ 19లో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మధ్య ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో చారిత్రక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధూ ఉపనదుల్లో భారత్‌కు తూర్పు వైపుగా ప్రవహించే నదులు బియాస్, రావి, సట్లెజ్‌లపై నియంత్రణ ఉంటుంది. అలాగే సింధు ఉపనదుల్లో పశ్చిమదిశగా ప్రవహించే సింధు, చీనాబ్, జీలం నదులపై పాకిస్థాన్‌కు నియంత్రణ ఉంటుంది.ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవలసి ఉంటుంది. జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. ఒప్పందం ప్రకారం పశ్చిమ వైపు నదులనుంచి స్వదేశీ అవసరాల కోసం నీటిని వినియోగించుకునే హక్కు భారత్‌కు ఉంది. అయితే నిల్వచేసే సామర్థం లేకపోవడంతో చట్ట ప్రకారం తన నీటి వాటాను భారత్ వినియోగించుకోలేకపోతోంది.

3.6 మిలియన్ ఎకరాల అడుగుల వరకు భారత్ నీటి నిల్వ సామర్థం ఉంచుకోవచ్చు. అలాగే 20,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నా కేవలం 3482 మెగావాట్ల విద్యుత్‌నే భారత్ ఉత్పత్తి చేయగలుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం వల్ల భారత్ కన్నా పాకిస్థాన్‌కే ఎక్కువ ప్రయోజనం కలిగిందనే వాదన వచ్చింది. 2016 ఉరీ ఉగ్రదాడి తరువాత భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 'రక్తం నీరు కలిసి ప్రవహించలేవు' అని తీవ్ర ఆందోళనతో భావోద్వేగం చెందడం గమనార్హం. ఒప్పందం కుదుర్చుకున్న నాటికి, ఇప్పటికి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, అందువల్ల అప్పటి ఒప్పందాన్ని పునస్సమీక్షించాలని భారత్ పట్టుబడుతోంది.ఈ మేరకు నోటీసులు జారీ చేసినా పాక్ నుంచి ఎలాంటి స్పందనలు రావడం లేదు. ఇప్పుడు ఒప్పందం నిలిపివేతకు భారత్ నిర్ణయించడం పాకిస్థాన్‌కు రానురాను తీవ్ర కష్టనష్టాలు తప్పవు. ఇకపై కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చినట్టు నిర్ణయాలు తీసుకోవచ్చు. జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాలను పాకిస్థాన్‌కు స్వేచ్ఛగా ప్రవహించకుండా డ్యామ్‌లు నిర్మించుకునే వీలుంటుంది. కశ్మీర్ లోయలో జీలం నది వరదలు రాకుండా నిర్మాణాలు చేపట్టేలా స్వేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చు. అప్పుడు పాకిస్థాన్‌కు కష్టాలు మరింత పెరుగుతాయి. పాకిస్థాన్‌లో 23.7 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ నదుల జలాలే ఆధారం. కరాచీ, లాహోర్, ముల్తాన్ నగరాలు ఈ నదుల నీటిపైనే మనుగడ సాగిస్తున్నాయి. ఒప్పందం ప్రకారం ఈ నదుల జలాల నుంచి 80% పాక్ వ్యవసాయానికి వినియోగిస్తోంది.

దాదాపు 16 లక్షల హెక్టార్లు సాగవుతున్నాయి.ఏటా 154.3 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఎఎఫ్) సాగునీరు సిందూ బేసిన్ నుంచే లభిస్తోంది. ఆహార భద్రతకు ఇదెంతో కీలకం. జీలమ్ నదిపై నిర్మించిన మంగల డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు ఏటా 8 శాతం విద్యుత్ ఉత్పత్తి లభిస్తోంది. సింధూ నదిపై నిర్మించిన తర్బేల డ్యామ్ నుంచి 16% విద్యుత్ లభిస్తోంది. ఇప్పుడు ఒప్పందం ఆగిపోతే 24% జలవిద్యుత్‌పై వ్యతిరేక ప్రభావం పడుతుంది. ఒప్పందం ప్రకారం లభించిన నీటిని నిల్వచేసుకునే సామర్థం పాకిస్థాన్‌కు లేకపోవడంతో మంగలా, తర్బేలా డ్యామ్‌లు కేవలం 14.4 ఎమ్ఎఫ్ నీటిని మాత్రమే నిల్వచేసుకోగలుగుతున్నాయి. పాకిస్థాన్ జిడిపిలో 25% ఈ నదుల నుంచే లభిస్తోంది. గోధుమ, వరి, చెరకు, పత్తి తదితర ముఖ్యమైన పంటలకు ఈ జిడిపి మద్దతు లభిస్తోంది. భారత్ నిర్ణయం వల్ల పాకిస్థాన్‌లో ఆహార ఉత్పత్తి దెబ్బతింటుంది. కొన్ని లక్షల మందికి ఆహారభద్రత లేకుండా పోతుం ది. నగరాలకు తాగు నీటి సరఫరా లోపించి ప్రజల్లో అలజడి ఏర్పడుతుంది. విద్యుత్ ఉత్పత్తి దెబ్బతిని గృహాలకు, పరిశ్రమలకు తగినంత విద్యుత్ సరఫరా కాకపోవచ్చు. ప్రజలు చేసిన అప్పులు తీర్చలేక, నిరుద్యోగం పెరిగి, గ్రామీణ ప్రాంతాలనుంచి వలసలు ఎక్కువయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

# చెన్నైపై హైదరాబాద్ ఘన విజయం









చెన్నై: వరుసగా రెండు ఓటముల తర్వాత ఐపీఎల్-18లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తిరిగి విజయాల బాట పట్టింది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బంతితో పాటు బ్యాట్‌తోనూ సమిష్టిగా రాణించిన సన్‌రైజర్స్.. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఈ సీజన్‌లో మూడో విజయాన్ని నమోదుచేసింది. చెపాక్‌లో చెన్నైపై సన్‌రైజర్స్‌కు ఇది తొలి విజయం కావడం విశేషం. లో స్కోరింగ్ మ్యాచ్‌లో సీఎస్‌కే నిర్దేశించిన 155 పరుగుల ఛేదనను ఆ జట్టు.. 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. ఇషాన్ కిషన్ (34 బంతుల్లో 44, 5 ఫోర్లు, 1 సిక్స్), కమిందు మెండిస్ (22 బంతుల్లో 32 నాటౌట్, 3 ఫోర్లు) రాణించారు.

మొదట హైదరాబాద్ బౌలర్లు కట్టడి చేయడంతో చెన్నై.. 19.5 ఓవర్లలో 154 పరుగులకే ఆలౌట్ అయింది. హర్షల్ పటేల్ (4/28), పాట్ కమిన్స్ (2/21), జయదేవ్ ఉనద్కత్ (2/21) ఆతిథ్య జట్టును భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. ఈ సీజన్‌లో చెన్నైకి తొలి మ్యాచ్ ఆడుతున్న డెవాల్డ్ బ్రెవిస్ (25 బంతుల్లో 42, 1 ఫోర్, 4 సిక్సర్లు), అయుశ్ మాత్రె (19 బంతుల్లో 30, 6 ఫోర్లు) సీఎస్‌కేను ఆదుకున్నారు. ఈ సీజన్‌లో చెన్నైకి ఇది ఆడిన 9 మ్యాచ్‌లకు గాను ఏడో ఓటమి. ఈ ఫలితంతో ప్లేఆఫ్ రేసు నుంచి ఆ జట్టు అధికారికంగా నిష్క్రమించినట్టే.

స్వల్ప ఛేదనలో హైదరాబాద్ ఇన్నింగ్స్ కూడా చెన్నై మాదిరిగానే సాగింది. ఖలీల్ రెండో బంతికే ప్రమాదకర అభిషేక్ శర్మను ఔట్ చేసి సీఎస్‌కేకు తొలి బ్రేకిచ్చాడు. నాలుగు బౌండరీలతో కుదురుకున్నట్టే కనిపించిన ఇంప్యాక్ట్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (19).. అన్షుల్ ఆరో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయి మళ్లీ నిరాశపరిచాడు. నాలుగో స్థానానికి ప్రమోట్ అయిన క్లాసెన్ (7)ను జడ్డూ బోల్తా కొట్టించాడు. అయితే ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ సెంచరీ తర్వాత వరుసగా విఫలమైన ఇషాన్.. చెన్నైతో పోరులో మాత్రం బాధ్యతాయుతంగా ఆడాడు. రెండో వికెట్‌కు హెడ్‌తో 37 పరుగులు, మూడో వికెట్‌కు అనికేత్‌తో 36 రన్స్ జత చేసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. తన శైలికి భిన్నంగా ఆడిన ఇషాన్.. అర్ధశతకానికి సమీపిస్తున్న క్రమంలో నూర్ అహ్మద్ వరుస ఓవర్లలో ఎస్ఆర్‌హెచ్‌కు రెండు షాకులిచ్చాడు. 12వ ఓవర్లో 44 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఇషాన్‌ను ఔట్ చేసిన అతడు.. మరుసటి ఓవర్లో అనికేత్‌నూ పెవిలియన్‌కు పంపి చెన్నైలో గెలుపు ఆశలు రేపాడు. కానీ మెండిస్, నితీశ్ రెడ్డి (19 నాటౌట్).. ఎలాంటి సంచలనాలకూ తావివ్వకుండా లాంఛనాన్ని పూర్తి చేశారు.

ఈ సీజన్‌లో బ్యాటింగ్ వైఫల్యాలతో తేలిపోతున్న సీఎస్‌కే.. హైదరాబాద్‌తో మ్యాచ్‌లోనూ దానినే కొనసాగించింది. ఇన్నింగ్స్ తొలి బంతికి వికెట్ కోల్పోయిన ఆ జట్టు.. పడుతూ లేస్తూ నామమాత్రపు స్కోరు సాధించింది. చెన్నైకి ఆడుతున్న అరంగేట్ర ఆటగాడు బ్రెవిస్, ఇటీవలే ఆ జట్టుకు ఎంట్రీ ఇచ్చిన అయుశ్ ఇద్దరే ఫర్వాలేదనిపించారు. ఈ మ్యాచ్‌తో మళ్లీ ఎస్ఆర్‌హెచ్ తుది జట్టులోకి వచ్చిన షమీ.. తొలి బంతికే షేక్ రషీద్‌ను డకౌట్ చేసి సీఎస్‌కేను ఆరంభంలోనే దెబ్బకొట్టాడు. మూడో స్థానంలో సామ్ కరన్ (9)ను ఆడించినా అతడూ విఫలమయ్యాడు. హర్షల్ ఐదో ఓవర్లో కరన్.. అనికేత్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ అయుశ్ మాత్రం ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. బౌండరీతో పరుగుల వేటను ప్రారంభించిన ఈ మహారాష్ట్ర కుర్రాడు.. కమిన్స్, ఉనద్కత్ బౌలింగ్‌లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలు రాబట్టాడు.

కానీ కమిన్స్.. ఆరో ఓవర్లో అయుశ్‌ను ఔట్ చేయడంతో చెన్నై కష్టాల్లో చిక్కుకుంది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన బ్రెవిస్.. జడేజా (21)తో కలిసి కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. అయితే మెండిస్.. పదో ఓవర్లో అద్భుతమైన బంతితో జడ్డూను క్లీన్‌బౌల్డ్ చేశాడు. 17 బంతుల్లో 17 పరుగులే చేసిన బ్రెవిస్.. మెండిస్ 12వ ఓవర్లో జూలు విదిల్చాడు. తన ట్రేడ్ మార్క్ షాట్ అయిన 'నో లుక్ సిక్స్'తో పాటు మరో రెండు సిక్సర్లు దంచడంతో చెన్నై స్కోరు 100 దాటింది. కానీ హర్షల్ మరుసటి ఓవర్లో లాంగాఫ్ వద్ద మెండిస్ కళ్లుచెదిరే డైవింగ్ క్యాచ్‌తో బ్రెవిస్ ఇన్నింగ్స్ ముగిసింది. శివమ్ దూబె (12), ధోనీ (6) విఫలమవగా ఆఖర్లో దీపక్ హుడా (22) కీలక పరుగులు జతచేశాడు. స్పిన్‌కు సహకరించే చెపాక్ పిచ్‌పై ఎస్ఆర్‌హెచ్ పేసర్లు ఏకంగా 9 వికెట్లు పడగొట్టడం విశేషం. అదీగాక ఈ సీజన్‌లో ఒక జట్టును ఆలౌట్ చేయడం హైదరాబాద్‌కు ఇదే ప్రథమం.

ఈ మ్యాచ్‌తో ధోనీ తన సుదీర్ఘ కెరీర్‌లో మరో మైలురాయిని చేరుకున్నాడు. టీ20లలో మహీకి ఇది 400వ మ్యాచ్. భారత్ నుంచి ఈ రికార్డు సాధించినవారిలో అతడు నాలుగో క్రికెటర్. ఈ జాబితాలో రోహిత్ శర్మ (456 మ్యాచ్‌లు), దినేశ్ కార్తీక్ (412), విరాట్ కోహ్లి (408).. ధోనీ కంటే ముందున్నారు. ఈ ఫార్మాట్‌లో ధోనీ.. 7,500కు పైగా పరుగులు చేశాడు.

సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లలో 154 ఆలౌట్ (బ్రెవిస్ 42, అయుష్ 30, హర్షల్ 4/28, కమిన్స్ 2/21)బీ

హైదరాబాద్: 18.4 ఓవర్లలో 155/5 (ఇషాన్ 44, మెండిస్ 32ని, నూర్ 2/42, కంబోజ్ 1/16)



## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 | 1.10 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 | 0.65 |
| బెంగళూరు | 9 | 6 | 3 | 12 | 0.48 |
| ముంబై | 9 | 5 | 4 | 10 | 0.67 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 9 | 5 | 4 | 10 | -0.05 |
| కోల్‌కతా | 8 | 3 | 5 | 6 | 0.21 |
| హైదరాబాద్ | 9 | 3 | 6 | 6 | -1.10 |
| రాజస్థాన్ | 9 | 2 | 7 | 4 | -0.62 |
| చెన్నై | 9 | 2 | 7 | 4 | -1.30 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# రైతుకు అధిక దిగుబడికి సూచనలు..!



దేశంలో దాదాపు 80 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. వీరికి పంటల బీమా, మార్కెటింగ్ సదుపాయాలు, మద్దతు ధరలు, రాయి తీల వంటి విషయాల్లో సరైన సహకారం అందడం లేదు. అనేక సంవత్సరా లుగా భూమి, నీరు వంటి సహజ వనరులను నిర్లక్ష్యం చేశాం. దీనివల్ల వాటిపై ఒత్తిడి పెరిగి, పంట దిగుబడులు పూర్తిగా పడిపోతున్నాయి. మనం అనుసరిస్తున్న నూతన విధానాలు సహజ వనరులను తక్కువ వినియోగిం చుకుంటూ.. వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా ఉండాలి. నూతన పరిజ్ఞానం, పద్ధతులు, రకాల అభివృద్ధిపైన దృష్టి సారించాలి. వ్యవసాయంలో రైతులు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే అస్థిరమైన రుతుపవనాలు, మార్కెట్ సమస్యలను ఎదుర్కొనేలా సంస్థాగతమైన విధానాలను రూపొందించాలి.
విశ్వవిద్యాలయాల్లో, విస్తరణ కార్యక్రమాల్లో, సహకార సంఘాల్లో చిన్న, సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయకుండా కృషిచేస్తేనే వ్యవసాయంలో సుస్థిరాభి వృద్ధి సాధ్యమవుతుంది. తాత్కాలికంగా వచ్చే సంక్షోభాలను తట్టుకొని కరవు పరిస్థితుల్లో కూడా రైతులు ఆదాయాన్ని గడించేలా విధానాలు ఉండాలి. దేశ వ్యవసాయరంగంలో కావాల్సినంత మానవ, సాంకేతిక వనరులున్నాయి. అయితే ప్రణాళికా వేత్తలు దీన్ని వ్యాపార అవకాశాలుగా మార్చడంలో నిర్లక్ష్యం చేశారు. రెండో పంచవర్ష ప్రణాళిక నుంచి సేద్యానికి కేటాయింపులు తగ్గి చారు. పట్టణ నిరుపేదలకు చౌకగా ఆహారధాన్యాలను పంపిణీచేసే వనరు గానే వ్యవసాయరంగాన్ని చూశారు. దీనితోనే ప్రజాపంపిణీ వ్యవస్థ వచ్చింది. ఆహారధాన్యాల సేకరణ, ధరల విధానంతో రైతులు తాము పండించిన ధాన్యం రవాణాలో ఆంక్షలు విధించారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ప్రభుత్వాల తీరు మారకపోవడంతో వ్యవసాయరంగంలో ఎన్నో సమ స్యలు తలెత్తుతున్నాయి.

**అధిక ఉత్పత్తి ఖర్చులు:** సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం ఆచరణలో సరైన పరిశోధన, అభివృద్ధి లేకపోవడం.స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచ కపోవడం. వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడం.ఎరువులపైన రాయితీ అసంబద్ధంగా ఉండటం.కాంప్లెక్సు ఎరువులు, పురుగుమందుల ధరల విధానంపై నియంత్రణ లేక పోవడం.విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం.పంట ఉత్పాదకతలు తక్కువగా ఉండటం..

**రైతుకొచ్చే వాటా స్వల్పం:** వినియోగదారుడు చెల్లించే దానిలో రైతులకు వచ్చేది చాలా తక్కువగాఉంటుంది. సింహభాగం దళారులకే వెళుతోంది.

**దీనికి కారణాలు:** రైతు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం. రైతు మార్కెట్లు లేకపోవడం.మార్కెట్ యార్డుల్లో నిల్వ సదుపాయాలు లేకపోవడం. సరైన సారథ్యం, అవగాహన లేమితో సహకార సంఘాలు విఫలమ య్యాయి.

**సూచనలు:** ఉత్పత్తి ఖర్చు తగ్గించి, ఉత్పాదకతను పెంచాలి. పెట్టుబడులు తగ్గించాలి. వ్యవసాయం సుస్థిరంగా, ఆచరణీయంగా, అనుకూలంగా ఉండాలి. ఈ దశలో పరిశోధనలు ఎక్కువగా జరగాలి.రైతుల్లో సమగ్ర సస్యరక్షణ (ఐ.పి.ఎం.) సమగ్ర పోషక యాజమాన్యంలో (ఐ.ఎన్.ఎం.) అవగాహన కల్పించేందుకు పెద్దపీట వేయాలి. పోలియో నిర్మూలనలో చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీవ్రస్థాయిలో దీనిపై ప్రచారం చేయాలి.రైతులకు అవరమయ్యే విషయాలపైన ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి వారు ఆచరించేలా ఒప్పించాలి.పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలు తమ ఇష్టానుసారంగా కాకుండా స్థానిక సమస్యల ప్రాతిపదికన పరిశోధనలు నిర్వహించాలి. ప్రభుత్వం యూరియా పైన రాయితీ తగ్గించాలి. లేదంటే దాని వాడకం. విపరీతంగా పెరిగి వాతావరణ, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లి హానికర పురుగుమందులపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. అధిక పన్నులు విధించి వీటి ఉత్పత్తి తగ్గేవిధంగా కట్టడి చేయాలి. అత్యవసర పరిస్థితుల్లోనే రైతులు వీటిని వాడేలా చూడాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువులు కేవలం పట్టాల కోసమే కాకుండా స్వల్పకాలిక స్వయం ఉపాధి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా విద్యాప్రణాళిక ఉండాలి.
వ్యవసాయంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం తెలిసేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇది చాలా ముఖ్యం. ఉదాహరణకు వరిసాగు తీసుకుంటే రైతులు ఎకరాకు 25-30 కిలోల విత్తనంతో పెంచిన నారు వాడుతున్నారు.

# పట్టుపురుగులలో సోకే సున్నపుకట్టు రోగం ఎలా వస్తుంది..!



వర్షాకాలం, చలికాలాల్లో పట్టుపురుగుల పెంపకంలో సున్నపుకట్టు రోగం ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో మంచి వర్షాలు కురిసి, గాలిలో తేమ పెరిగినందున ఈ రోగం పట్టు పురుగులకు ఎక్కువగా సోకేందుకు ఆస్కారముంది. అందువల్ల వర్షాకాలం, చలికాలంలో పురుగులు ఈ రోగ బారిన పడకుండ అవగాహన కల్గి, తగిన ముందు జాగ్రత్త.

**చర్యలు పాటించాలి :** సున్నంకట్టు రోగం ఎలా సోకుతుంది? పట్టు పురుగులకు సున్నంకట్టు రోగం బావిరియా బాసియానా అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. ఇది అంటువ్యాధి. రోగగ్రస్త పురుగులు ఆరోగ్యవంతమైన పురుగుల దేహానికి తగిలినా అంటుకున్నా ఈ రోగం సోకుతుంది. ఈ రోగం పట్టుపురుగు లకే కాక మల్బరీ, ఇతర తోటల్లోని కీటకాలకూ సోకుతుంది. రోగ లక్షణాలు: ఈ రోగం సోకిన పట్టుపురుగులు మొదట మెత్తబడి చనిపోతాయి. చనిపోయిన పురుగులు దేహం నెమ్మదిగా గట్టిపడి, దేహం నుంచి శిలీంద్రజాలం బయటికి చొచ్చుకొని వచ్చి దేహమంతా తెల్లనిసుద్దముక్కవలె మారుతుంది. పురుగులు మొదట గోధుమరంగుతో గృహ పట్టు కూడిన పింక్ రంగులోకి మారుతాయి. ఈ రంగు ఒకరకమైన బ్యాక్టీరియా (సెర్రిషియా మార్సిసెన్స్) వల్ల వస్తుంది. తరువాత క్రమంగా కొన్ని వల్ల శిలీంద్రజాలం దేహమంతా కప్పి వెలువ ఆ. ఈ తెల్లని సుద్దముక్కవలె మారుతుంది.
రోగవ్యాప్తి: రోగ వ్యాప్తికి మూలాధారం రోగగ్రస్త పురుగులు, ఇతర కీటకాలైన ఆకు చుట్టు పురుగు ఎర్రగొం గళి పురుగులు మొదలైనవి. ఈ రోగ గ్రస్త పురుగులపై ఉన్న అసంఖ్యాక జాగ్రత్త శిలీంద్ర కొనిడియాలు తేలికగా , గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు పల్లెలోని రైతుల గృహాల్లోకి కూడా ఇవి వ్యాపిస్తుంటాయి. పురుగుల 5వ దశలో (ఆఖరి బ్యాక్తి దశలో) ఈ రోగం సోకితే, చనిపో సెన్స్) ఒక పురుగు దేహం నుంచి కొన్ని కోట్ల శిలీంద్ర కొనిడియాలు వెలువడుతాయి. ప్రతి ఒక కొనిడియారోగాన్ని కలిగించే సామ ర్థ్యాన్ని కలిగి ఉంటుంది.ఇతర కీటకాలనుంచి ఈ రోగం సోకకుండా పట్టుపురుగులను కాపాడాలి. దీనికోసం మల్బరీ, ఇతర తోటలోని కీటకాలను నివారించాలి. పట్టుపురుగుల పడకల నుంచి రోగగ్రస్థ పురుగులు చనిపోయి గట్టి ఏర్ప పడకముందే వాటిని తీసివేసి,వాటిపై శిలీంద్ర నాశక పొడులను చల్లి తరువాత కాల్చివేయాలి. రోగ గ్రస్థ పురుగులను బయట పడవేయాలి. మిశ్రమం తయారీ: 2 శాతం కాప్టాన్ సున్నపు పొడి , 2 పాళ్ళ కాప్టాన్ పొడిని 98 పాళ్ళ సున్నపు పొడినందు (20 గ్రా. కాప్టాను 980 గ్రా. సున్నపుపొ డిలో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) బాగా కలపాలి. 2 శాతం డైథేన్ ఎం-45 కెవొలిన్ మిశ్రమం: 2 పాళ్ళ డైథేన్ ఎం-45 పొడిని 98 పాళ్ళ కెవొలిన్ (20గ్రా. డైథేన్ ఎం-45ను 980 గ్రా. కెవొలిన్ పొడితో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) పొడి తో కలపాలి.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

**జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర**
**వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు**
**ఆశాజనకంగా దిగుబడులు**
**పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**
**జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర**

యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.
మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటీని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్దియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్యాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

సూత్రాలు ఎలా ఉన్నాయంటే?


వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ా

%'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల –నేజా – నేజ –లకోరీ –లకోరి – తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి– అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %--% ఉత్వలోపం పెండిండ్లు–డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు %--% పెండిండ్లతో %--% పెండ్లిళ్లతో %--% పెండ్లిండ్లలో %--% పెండ్లిళ్లలో– అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా

ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,

అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి. మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..

మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ా% ఉదాహరణగా

ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు.

మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి %--% నడాననుంచి %--% నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీద కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత–పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# పాక్‌లో మొదలైన భయం.. లష్కరే చీఫ్, జైషే చీఫ్‌లను ఐఎస్ఐ సైనిక శిబిరంలో దాచిన పాక్..

పాక్‌లో మొదలైన భయం.. లష్కరే చీఫ్, జైషే చీఫ్‌లను ఐఎస్ఐ సైనిక శిబిరంలో దాచిన పాక్..

ఎవరి ప్రాణాలను అయినా తీయడం చాలా సులభం.. అదే మన వరకూ మరణం వస్తే అన్న ఆలోచన కూడా నచ్చదు.. ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఎన్ని ప్రయత్నాలు అయినా చేస్తారు.. అది ఉగ్రవాదులైనా సరే అనిపిస్తుంది ప్రస్తుతం పాకిస్తాన్ ఐఎస్ఐ పరిస్థితి చూస్తే. పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత.. భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం మొదలు పెట్టింది. ఇది పాకిస్తాన్‌లో భయాందోళనలు సృష్టించింది. ఉగ్రవాదులను కఠినంగా శిక్షిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించడంతో లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జైషే చీఫ్ మసూద్ అజార్ లను పాకిస్తాన్ ఐఎస్ఐ దాచిపెట్టింది.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం కార్యాచరణలో ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యను తీసుకుంది. దీంతో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. భారతదేశం తమపై దాడి చేస్తుందని పాక్ ప్రభుత్వం భయపడుతోంది. అదే సమయంలో తాము పెంచి పోషిస్తున్న ఉగ్రవాద నాయకులను దాచే పనిని కూడా ప్రారంభించింది. పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాద సూత్రధారులు, లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, ఉగ్రవాది మసూద్ అజార్‌లను దాచిపెట్టినట్లు తెలుస్తోంది.

సమాచారం ప్రకారం హాఫీజ్ సయీద్ పై దాడి జరుగుతుందని పాకిస్తాన్ భయపడుతోంది. హాఫీజ్ సయీద్‌ను ఐఎస్ఐ సైనిక శిబిరంలో దాచిపెట్టింది. అతను అబోటాబాద్‌లోని ఐఎస్ఐ సేఫ్ హౌస్‌లో దాక్కున్నాడు. అతడిని ఎక్కడికీ వెళ్ళనివ్వడం లేదు. పాకిస్తాన్ ఎంతగా భయపడిందంటే.. ఏప్రిల్ 27న మురిడ్కేలో జరగాల్సిన హాఫీజ్ కార్యక్రమాన్ని రద్దు చేసింది. అంతేకాదు ఉగ్రవాది మసూద్ అజార్ కూడా భారత్ దాడి చేస్తుందనే భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. మసూద్ అజార్‌ను ఐఎస్ఐ బహవల్‌పూర్‌లో దాచిపెట్టింధ్ఃాని మోడీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. ప్రపంచంలో ఎక్కడ దాగున్నా ఉగ్రవాదులను తుద ముట్టిస్తామని చెప్పారు. దీంతో పాకిస్తాన్ కు చెమటలు పడుతున్నట్లు తెలుస్తోంది. బీహార్‌లోని మధుబనిలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అమాయకమైన పర్యాటకులను దారుణంగా చంపారు. బాధితుల కుటుంబానికి దేశం అండగా నిలుస్తుంది. చాలా మంది చికిత్స పొందుతున్నారు. ఉగ్రవాద దాడిలో తల్లి దండ్రులు తమ కొడుకును కోల్పోయారు.. స్నేహితుడిని కోల్పోయారు. శత్రువులు భారతదేశ విశ్వాసంపై దాడి చేశారు. నిరాయుధులైన ప్రజలపై దాడి జరిగింది. ఈ దాడి చేసిన ఉగ్రవాదులకు, కుట్ర పన్నిన వారికి వారు ఊహించిన దానికంటే పెద్ద శిక్ష పడుతుంది. మేము ఉగ్రవాదుల భూమిని నేలమట్టం చేస్తాము. 140 కోట్ల మంది భారతీయుల సంకల్ప శక్తి ఇప్పుడు ఉగ్రవాద నాయకుల వెన్ను విరిచేస్తుందని చెప్పారు.పహల్గామ్ ఉగ్రదాడికి నిషేధిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (%ు=ఖీ%) బాధ్యత వహించింది. ఈ సంస్థ పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా పాకిస్తాన్ (%ాజు%) ఉగ్రవాది హాఫీజ్ సయీద్ కి అనుబంధ సంస్థగా పరిగణించబడుతుంది. 2008 ముంబై ఉగ్రవాద దాడుల వెనుక ఉన్న లష్కర్ గ్రూపు 2019లో %ు=ఖీ% ఒక ఫ్రంట్‌గా ఉద్భవించింది. కాశ్మీర్‌లో ఉగ్రవాద సంఘటనలు నిర్వహించడానికి ఇది పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ సాధనం అని చెబుతున్నారు. ఈ సంస్థ ఆన్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా యువతను నియమించుకోవడంతో పాటు.. కశ్మీర్ లోయలో ఆయుధాలను, మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేయడం





వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంది. హాఫీజ్ సయీద్ ఆధ్వర్యంలో ఐఎస్ఐ ఈ సంస్థను పెంచి పోషిస్తోంది.

జైషే మహ్మద్ (జెఎం) వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌ను ఐక్యరాజ్యసమితి ఉగ్రవాదిగా ప్రకటించింది. ఈ ఉగ్రవాది 2001లో భారత పార్లమెంటుపై దాడి చేశాడు. 2008లో 26/11 ముంబై దాడిలో కూడా సూత్రధారి. ఈ ఉగ్రవాది 2016లో పఠాన్‌కోట్ దాడికి .. 2019లో పుల్వామా దాడికి కూడా సూత్రధారి. అజార్ తన ఉగ్రవాద చర్యల ద్వారా చాలా మంది అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్నాడు. ఈ కారణంగానే అతను భారతదేశంలోని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల లిస్టు లో అగ్రస్థానంలో ఉన్నాడు. డిసెంబర్ 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 814 (%×జ%814)ని హైజాక్ చేసి.. అజార్ ని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. విమానంలోని ప్రయాణీకులను రక్షించేందుకు జరిగిన ఒప్పందం ప్రకారం అప్పటి భారత అధికారులు అజర్ ని విడుదల చేశారు.


# దెబ్బకు దెబ్బ.. పహల్గాం మారణకాండ ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇల్లు పేల్చివేత!

దెబ్బకు దెబ్బ.. పహల్గాం మారణకాండ ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇల్లు పేల్చివేత!

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో సైన్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలు ప్రస్తుతం బిజ్‌బెహరా, త్రాల్ ప్రాంతాల్లో కూంబింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లో లోకల్ టెర్రరిస్ట్‌ల నివాసాలపై దాడి చేస్తున్నారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో.. కుల్నార్ బాజీపురాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేశారు.. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో సైన్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలు ప్రస్తుతం బిజ్‌బెహరా, త్రాల్ ప్రాంతాల్లో కూంబింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లో లోకల్ టెర్రరిస్ట్‌ల నివాసాలపై దాడి చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లోని బందీపురా జిల్లాలో ఎన్‌కౌంటర్ చేశారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో.. కుల్నార్ బాజీపురాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని ట్రాల్‌లోని మోంఘమా ప్రాంతంలో ఓ ఉగ్రవాది ఇంటిని సైన్యం గుర్తించింది. ఐఈడీ బాంబులతో ఉగ్రవాది ఇంటిని బలగాలు పేల్చేశాయి. ఆ ఇల్లు ఆసిఫ్ షేక్ అనే ఉగ్రవాదిదని అధికారులు గుర్తించారు. ఏప్రిల్ 22న పహల్గామ్ లోయలో పర్యాటకులపై జరిపిన దాడిలో 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూకలో ఆసిఫ్ షేక్ పేరు తెరపైకి వచ్చింది. దీంతో అతడి కోసం ముమ్మర దర్యాప్తు జరుగుతుంది. సమాచారం ప్రకారం లష్కరే తోయిబా (%ామ%) స్థానిక కమాండర్‌గా ఆసిఫ్ షేక్ వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

వర్గాల సమాచారం ప్రకారం.. భద్రతా దళాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు ఆ ప్రాంగణంలో కొన్ని అనుమానాస్పద వస్తువులను గమనించారు. ప్రమాదాన్ని గ్రహించిన సిబ్బంది వెంటనే ఆ ప్రదేశం నుంచి వెనక్కి వెళ్లి.. ఆ తర్వాత కొద్దిసేపటికే భారీ పేలుడుతో ఇంటిని ధ్వంసం చేశారు. దీంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. పేలుడుకు సంబంధించి ఖచ్చితమైన వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ధ్వంసం చేసిన ఇంటిలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందినట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు.పహల్గామ్‌లో జరిగిన పాశవిక ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు మొత్తం ఐదు నుంచి ఏడు వరకు ఉండవచ్చని, పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఇద్దరు స్థానిక ఉగ్రవాదుల సహాయంతో ఈ దాడి జరిగిందని అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో ప్రత్యక్ష సాక్షుల ప్రకారం బిజ్‌బెహారా నివాసి ఆదిల్ థోకర్ అలియాస్ ఆసిఫ్ షేక్ అనే ఉగ్రవాది కూడా ఉన్నట్లు బయటపడింది. ఉగ్రవాద దాడిలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న ముగ్గురు ఉగ్రవాదుల స్కెచ్‌లను భద్రతా సంస్థలు కూడా విడుదల చేశాయి. ఆ ముగ్గురు ఉగ్రవాదులు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా అని అధికారులు తెలిపారు. వారికి మూసా, యూనస్, ఆసిఫ్ అనే కోడ్ పేర్లు ఉన్నాయి. వీరు పూంచ్‌లో ఉగ్రవాద సంబంధిత సంఘటనలకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు.పంచం ఉలిక్కిపడింది. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 28 మంది మరణించగా, డజనుకు పైగా గాయపడ్డారు. కశ్మీర్ పోలీస్, ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఆరుగురు ముష్కరులు.. లోడెడ్ తుపాకులను అమాయకులైన టూరిస్టులపైకి ఎక్కుపెట్టారు. పేర్లు, ఐడీ కార్డులు అడిగిమరీ చంపేశారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడుల్లో ఇది ఒకటి. అయితే, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ఎంతమంది మరణించారన్నది ప్రభుత్వం ఇంకా అధికారికంగా నిర్ధారించలేదు. ఉగ్రదాడి తర్వాత భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఆ ప్రాంతంలో భద్రతను





మరింతపెంచారు. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉండే పర్యాటక ప్రాంతంలో వీధులన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ అత్యవసర సమీక్ష నిర్వహించారు. సౌదీ టూర్ మధ్యలో తిరిగొచ్చిన ప్రధాని ఎయిర్‌పోర్టులోనే ఘటనపై %చీూా% అజిత్ దోవల్ నుంచి వివరణ తీసుకున్నారు. కాసేపట్లో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ అయ్యి కీలక నిర్ణయం తీసుకోనుంది. పహల్గామ్ దాడికి నెలరోజుల ముందే ఉగ్రవాదులు స్కెచ్ వేశారు. ఈనెల 1 నుంచి 7 వరకు పహల్గామ్‌లోనే కొన్ని హొటల్స్‌లో రెక్కీ కూడా నిర్వహించారు. నలుగురు ఉగ్రవాదులు దాడిలో పాల్గొన్నట్లు అంచనా వేశారు. దాడి ఘటనపై %చీఖూా% దర్యాప్తు చేస్తోంది. పహల్గామ్ సమీపంలో నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్నా బైక్‌ని గుర్తించాయి భద్రతా బలగాలు. బైక్ మీద ఉగ్రవాదులు ప్రయాణించినట్లు అనుమానిస్తున్నారు. బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రదాడితో.. జమ్మూ కశ్మీర్‌లో హై అలర్ట్ ప్రకటించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో.. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్మీ, %జనాఖీ%, వాయుసేన బలగాలు కూంబింగ్‌లో పాల్గొంటున్నాయి.ఉగ్రదాడిలో చనిపోయినవారి మృతదేహాలను విమానాల్లో తరలిస్తున్నారు. శవపేటికల్లో ప్యాక్ చేసి తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ఇద్దరు తెలుగువారు చనిపోయారు. వారిని విశాఖకు చెందిన చంద్రమౌళి, నెల్లూరుకు చెందిన మధుసూదన్‌గా గుర్తించారు. డెడ్‌బాడీలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు పహల్గామ్‌లో హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ దుస్తుల్లో వచ్చి ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో కాపాడటానికి వచ్చిన జవాన్లను చూసి భయపడుతున్నారు. తమను చంపొద్దంటూ జవాన్లను వేడుకుంటున్న వీడియో వైరల్‌గా మారింది.

## వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లు కొట్టేయండి! సుప్రీం కోర్టును కోరిన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లకు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. చట్టం రాజ్యాంగబద్ధమని, మత స్వేచ్ఛను హరించలేదని వాదిస్తూ, 20 లక్షల హెక్టార్లకు పైగా అదనపు వక్ఫ్ భూమి గురించి ప్రస్తావించింది. పార్లమెంటరీ ప్యానెల్ సమగ్ర అధ్యయనం తర్వాతే సవరణలు చేపట్టామని కేంద్రం తెలిపింది.%వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లకు కౌంటర్‌గా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో తన ప్రాథమిక అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో వక్ఫ్ చట్ట రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటీషన్లు కొట్టేయాలని కోరింది. వక్ఫ్ చట్టంపై “బ్లాంకెట్ స్టే” ఉండదని పేర్కొంది. 1,332 పేజీల ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌లో ప్రభుత్వం వివాదాస్పద చట్టాన్ని సమర్థించింది. 2013 తర్వాత ఆశ్చర్యకరంగా 20 లక్షల హెక్టార్లకు పైగా(ఖచ్చితంగా 20,92,072.536) వక్ఫ్ భూమి అదనంగా ఉందని పేర్కొంది.మొఘల్ శకానికి ముందు, స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలో సృష్టించబడిన మొత్తం వక్ఫ్‌ల భూమి 18,29,163.896 ఎకరాలు అని అఫిడవిట్ పేర్కొంది. ప్రైవేట్, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడానికి మునుపటి నిబంధనలను దుర్వినియోగం చేసినట్లు అందులో పేర్కొంది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షేర్షా సి షేక్ మొహిద్దీన్ ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లు మత స్వేచ్ఛ ప్రాథమిక హక్కులను సవరణలు హరించాయనే తప్పుడు ప్రాతిపదికన ముందుకు సాగాయని అఫిడవిట్‌లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం శాసన సామర్థ్యం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఆధారంగా కోర్టు ఒక చట్టాన్ని సమీక్షించవచ్చని పేర్కొంది.ప్రధాన రాజకీయ పార్టీల సభ్యులతో కూడిన పార్లమెంటరీ ప్యానెల్ ద్వారా చాలా సమగ్రమైన, లోతైన, విశ్లేషణాత్మక అధ్యయనం తర్వాత ఈ సవరణలు చేపట్టామని ప్రభుత్వం తెలిపింది. వక్ఫ్ వంటి మతపరమైన దానధర్మాలు మతపరమైన స్వయంప్రతిపత్తిని అతిక్రమించకుండా, విశ్వాసులు, సమాజం వాటిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిర్వహించబడుతున్నాయని నిర్ధారించడానికి పార్లమెంటు తన








పరిధిలో వ్యవహరించింది అని అది పేర్కొంది. ఈ చట్టం చెల్లుబాటు అయ్యేదని, చట్టబద్ధమైన శాసన అధికారాన్ని వినియోగించడం ఫలితంగా ఉందని కేంద్రం పేర్కొంది. శాసనసభ అమలు చేసిన శాసన పాలనను భర్తీ చేయడం ఆమోదయోగ్యం కాదని అఫిడవిట్‌లో పేర్కొంది. ఏప్రిల్ 17న “వినియోగదారుడి ద్వారా వక్ఫ్”తో సహా వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని, మే 5 వరకు కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, బోర్డులకు ఎటువంటి నియామకాలు చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై మే 5న ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఈ విషయాన్ని విచారించనుంది.